
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ధనుర్మాస పూజలు

లోపలి పేజీలో


ఏలూరు | సంపుటి:01 | సంచిక:10 | శనివారం | డిసెంబర్ 21, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana






# సెంటు భూమి కబ్జా చేసినా ఖబడ్దార్..

- భూ కబ్జాలు, మోసాలు, బెదిరింపులకు పాల్పడితే జైలే దిక్కు
- భూ సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం, రీసర్వేలోని తప్పులనూ సరిచేస్తాం
- ప్రతిఒక్కరికీ న్యాయం చేయాలనేది నా ఆలోచన, ఎన్డీఏ ప్రభుత్వం ఆలోచన
- ఎంతో నమ్మకంతో 57 శాతం ఓట్లతో మమ్మల్ని గెలిపించారు
- ప్రజల ఆశల్ని నెరవేర్చేందుకు ఆర్నెళ్లుగా కష్టపడుతున్నాం
- గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసింది
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మన భూమికి దిక్కులేకుండా చేసే పరిస్థితిని తీసుకొచ్చారు
- రెవెన్యూ సదస్సుల ద్వారా 95,263 పిటిషన్లు వచ్చాయి
- దాదాపు 3 లక్షల మంది సదస్సులకు హాజరయ్యారు
- పాస్‌పుస్తకంపై క్యూఆర్ కోడ్, జియో ట్యాగింగ్‌తో ఎప్పటికప్పుడు రికార్డులను పరిశీలించుకునే అవకాశం కల్పిస్తాం
- ఈడుపుగల్లు రెవెన్యూ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2



# డోలీ మోతలకు ఇక మన్యం దూరం
# గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

-మన్యం, అల్లూరి జిల్లాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన

- గిరిజన ప్రాంతాల్లో డోలీలకు స్వస్తి పలికేందుకు రహదారుల నిర్మాణం

-గిరిజన గ్రామం బాగుజోలలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

# గత ప్రభుత్వ రాక్షస పాలనతో రాష్ట్రం అభవృద్ధిలో 30 ఏళ్లు వెనక్కెళ్లింది

-ఏపీని లూటీ చేసి అప్పులు మన నెత్తిన పెట్టిపోయారు

-రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు గారు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు

-కుప్పం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తాం

-అడవిబూదుగూరులో మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి

ప్రజాభూమిప్రతినిధి,కుప్పం:

గత ప్రభుత్వ విధ్వంస పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని, రాష్ట్రాన్ని లూటీ చేసి అప్పులు మన నెత్తిన వేసి వెళ్లారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గంలో 2వ రోజు పర్యటనలో భాగంగా అడవిబూదుగూరులో పర్యటించారు. మహిళలతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ. చంద్రబాబు గారు ఎప్పుడూ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలా అనే ఆలోచిస్తుంటారు. పేదరికం లేని సమాజం రావాలని, అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. చంద్రబాబు గారు తన పాలనా సామర్థ్యం, విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారు నాకు నమ్మకం ఉంది...గడిచిన ఐదేళ్లలో రాక్షస పాలనలో టీడీపీ కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకున్నారు. పల్నాడులో చంద్రయ్యను అన్యాయంగా చంపేశారు. కార్యకర్తల త్యాగాలు వెలగట్టలేనివి. కష్టకాలంలోనూ చంద్రబాబు గారిపైన నమ్మకం పెట్టుకుని ఆయన చెయ్యి వదలకుండా పనిచేశారు. కార్యకర్తలను ఆదుకుం టాము. వారి బాధ్యత మాదే. కుప్పం ప్రజలు చంద్రబాబు గారిని 8 సార్లు గెలిపించారు. కుప్పం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారు.

మిగతా 2లో





2

# హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత

# రాష్ట్రానికి వాయు'గండం'

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది రానున్న 12 గంటల్లో ఉత్తరం వైపు కదులుతూ వాయు గుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే మరో 24 గంటల్లో ఉత్తర-ఈశాన్య దిశగా వాయుగుండంగా కదిలే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. దీంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాకినాడ, అల్లూరి, అనకాపల్లి, విశాఖ, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

**40-50 కిలోమీటర్ల వేగంతో :** అలాగే తీరం వెంబడి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. మరో రెండ్రోజులు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. కళింగపట్నం-మచిలీపట్నం వరకు అన్ని పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గడిచిన 24 గంటల్లో విజయనగరం జిల్లా మెంటాడలో 6 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు వివరించారు. తీవ్ర అల్ప పీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మెఘావృతమైంది. రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల ఉరుముల తో కూడిన జల్లులు పడే సూచనలు ఉన్నాయని విశాఖ వాతవారణశాఖ స్పష్టం చేసింది.బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడన ప్రభావం శ్రీకాకుళం జిల్లాలో కనిపిస్తోంది. చల్లని గాలులు, వర్షపు జల్లులతో సిక్కోలు తడిసి ముద్దవుతోంది.



# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మరో రెండు కీలక ఒప్పందాలు

- ప్రభుత్వంతో కలిసి పనిచేయనున్న ఫిజిక్స్ వాలా, టీబీఐ

-మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఒప్పందాలపై సంతకాలు

-ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యమన్న నారా లోకేశ్

# తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ కు ఊరట

-ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్ కు రిలీఫ్

-10 రోజుల వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశం

-ఏసీబీ విచారణకు సహకరించాలని కేటీఆర్ కు ఆదేశాలు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఊరట లభించింది. 10 రోజుల వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 30 లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఏసీబీ విచారణకు సహకరించాలని కేటీఆర్ ను హైకోర్టు ఆదేశించింది. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం, ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు.

# కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ. 600 కోట్లు: రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై శాసనసభలో చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టంచారు. స్పీకర్ పోడియంలోకి కూడా దూసుకుపోయారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అసెం బ్లీలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై చర్చించాలని ఇంతకాలం కేటీఆర్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ. 600 కోట్లు

మొదటిపేజీ తరువాయి

ఈ-కార్ రేసింగ్ ప్రతినిధులు తనను కలిశారని... రూ. 600 కోట్ల పెండింగ్ నిధులు రావాల్సి ఉందని... వాటిని ఇవ్వాలని అడిగారని రేవంత్ చెప్పారు. మీరు ఓకే అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారని తెలిపారు. ఎఫ్ఈవో ప్రతినిధులు తనను కలిసిన తర్వాతే తనకు ఈ విషయం తెలిసిందని చెప్పారు. కార్ రేస్ నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం రూ. 600 కోట్ల విలువైనదని రేవంత్ అన్నారు. పెండింగ్ డబ్బుల కోసం నిర్వాహకులు తన వద్దకు వచ్చినప్పుడే ఆ విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. తాను జాగ్రత్త పడటం వల్ల రూ. 450 కోట్లు మిగిలాయని అన్నారు. ఈ విషయంపై ఏసీబీ విచారణ జరుగుతోందని అన్నారు. కేటీఆర్ వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరుగుతోందని... అందువల్ల తాను ఎక్కువ మాట్లాడడంలేదని చెప్పారు.

# సెంటు భూమి కబ్జా చేసినా ఖబడ్దార్..

ప్రజాభూమిప్రతినిధి,కృష్ణాజిల్లా (ఈడుపుగల్లు):

కృష్ణా జిల్లా, పెనమలూరు నియోజకవర్గంలోని ఈడుపుగల్లు గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రజల నుంచి రెవెన్యూ సమస్యలకు సంబంధించి పిటిషన్లను స్వయంగా స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.57 శాతం ఓట్లతో గొప్ప మెజారిటీతో గెలిపించి ఎన్డీఏ ప్రభుత్వంపై మీరు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు ఆర్నెళ్లుగా కష్టపడుతున్నామని.. ఇంకా కష్టపడతామని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపించాలనేది మా ఆలోచన అని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వం భూకబ్జాలతో మొదలుపెట్టి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసింది. విధ్వసం సృష్టించారు. మన జీవితాలను అంధకారంలోకి నెట్టారు. గతంలో ఎప్పుడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజల ఆశల మేరకు పనిచేసే ప్రభుత్వం ఇదని స్పష్టమైన హామీ ఇస్తున్నా. ఒకవైపు అవినీతి.. మరోవైపు వ్యవస్థల విధ్వంసం.. అధికార యంత్రాంగాన్ని నిర్వీర్యం చేయడం.. ఇలా అనేక సమస్యలను సృష్టించారు. ఇప్పటివరకు లక్షా 57 వేల 481 అర్జీలు నా దగ్గరకు వచ్చాయి. రికార్డ్ ఆఫ్ రైట్స్ కోసం 78,854 దరఖాస్తులు వచ్చాయి. ఇంటి జాగా కోసం 9,830 వినతులు, ల్యాండ్ గ్రాబింగ్‌కు సంబంధించి 9,528 ఫిర్యాదులు వచ్చాయి. ఇవికాకుండా గవర్నమెంట్ భూమి కోసం 8,366 దరఖాస్తులు వచ్చాయి. ఆక్రమణలకు సంబంధించి 8,227 వచ్చాయి. అధికార యంత్రాంగంపైన ఫిర్యాదులు 8 వేలు వచ్చాయి. 22ఏ ద్వారా అక్రమాలకు పాల్పడ్డారు. పట్టా భూములను కబ్జాచేశారు. ఒకటి రెండు కాదు కొన్ని వందల కేసులు జరిగాయి. ఇవన్నీ చూసిన తర్వాత నేను ఒక్కటే నిర్ణయించుకున్నాను. మీ భూమిని మీకు ఇప్పించే బాధ్యత తీసుకొని పట్టుదలతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.భూమి అనేది భవిష్యత్తుకు సంబంధించిన అంశం:భూమి అనేది ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని.. ఒక గజమైనా, సెంటు అయినా, ఎకరా అయినా ప్రాణంతో సమానమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సర్వస్వంగా భావించే భూమిని గత ప్రభుత్వంలో అడ్డగోలుగా లాక్కున్నారని అన్నారు. భూమికి, మనకు ఉన్న బంధాన్ని తెంచేయాలని చూశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారు. ఈ యాక్ట్‌తో ఆనాటి ముఖ్యమంత్రి గుమస్తాలను పెట్టుకొని మీ భూమిపై పెత్తనం చేసే పరిస్థితికి వచ్చారన్నారు. వారసత్వంగా వచ్చిన లేదా కష్టపడి భూమిని కొనుక్కొంటే దానిపైన ఆయన బొమ్మ వేసుకున్నారు. రాజముద్ర ఉండాల్సిన చోట ఆయన సొంత బొమ్మ వేసుకున్నారు. మనదగ్గర బ్రిటిష్ కాలం నుంచి చాలా పటిష్టంగా రికార్డులు ఉన్నాయి. నిజాం పాలనతో పాటు కొందరు హైదరాబాద్ నుంచి పాకిస్తాన్ వెళ్లిపోవడం వంటి కారణాల వల్ల తెలంగాణలో రికార్డులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉంటాయి. కానీ.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బ్రిటిష్‌వారు చాలా పకడ్బందీ రికార్డులను నిర్వహించారు. జమాబందీలో మనం డబ్బులుకట్టి మన భూమి మన పేరుతో ఉందో లేదో ఏటా చూసుకునేవాళ్లం. అలాంటి మంచి వ్యవస్థ ఉన్న స్థితి నుంచి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మన భూమి మనకు లేకుండా చేసే స్థితికి తీసుకొచ్చారు. అందుకే చెప్పిన మాట ప్రకారం మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించి ఆ చట్టాన్ని రద్దు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. రాళ్లపై ఉన్న ఫొటో తీయడానికి రూ. 12 కోట్లు అయింది:భూముల సర్వే పేరుతో విధ్వంసం సృష్టించి.. రాళ్లపై ఫొటోలు వేసుకున్నారని.. ఆ బొమ్మలు తీయడానికి రూ. 12 కోట్లు అయిందని ముఖ్యమంత్రి వివరించారు. మొన్నటివరకు మీరు భయంభయంగా బతికారని.. భూమిని కబ్జా చేసినా, 22ఏలో పెట్టినా, భూమి మీది కాదని చెప్పినా మాట్లాడాలంటే భయపడే పరిస్థితికి వచ్చారు.

కానీ.. ఇప్పుడు మీరు స్వేచ్ఛగా ఇక్కడికి వచ్చి, నేరుగా అడిగే అధికారం ఎన్డీఏ ప్రభుత్వం మీకు ఇచ్చింది. దాదాపు అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పెడుతున్నాం. ఈ సదస్సుల ద్వారా 95,263 పిటిషన్లు వచ్చాయి. డిసెంబర్ 6న ప్రారంభించి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు పెడుతున్నాం. దాదాపు 3 లక్షల మంది ఈ సదస్సులకు హాజరయ్యారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి మీ భూమి మీకు ఇచ్చే బాధ్యత మాది. ఇందులో ఎలాంటి అనుమానం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యంత పారదర్శకంగా సమస్యల పరిష్కారం: ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ - 2024 చట్టం తీసుకొచ్చామని.. ఎవరైనా వేరేవాళ్ల భూమిని కబ్జాచేస్తే అలాంటి వారిపై చాలా కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా మోసం చేసి భూమిని లాక్కున్నా, బలవంతంగా బెదిరించి లాక్కున్నా కొత్త చట్టం వర్తిస్తుందని, జైల్లో పెట్టే అధికారం ఇచ్చాం. ఎవరైనా ఒకసారి తప్పుచేస్తే పీడీ యాక్టు కింద జైలుకు పంపించే హక్కును చట్టం కింద తీసుకొచ్చాం. మరోవైపు ఎక్కడ భూకబ్జా జరిగినా.. భూకబ్జాకు పాల్పడినా వారిని జైల్లో పెట్టడమే కాకుండా భూమి విలువ మేరకు జరిమానా కూడా వేస్తున్నాం. ఎవరైనా ఒక సెంటు భూమి కబ్జా చేసినా ఖబడ్దార్.. తాటతీస్తాం. ఎవరినీ వదిలిపెట్టం. ఎవరైనా వేరేవారి భూమిపై కన్నేస్తే జైలు కనిపించాలి.. దాదాపు 16,816 గ్రామాలకు గాను 6,698 గ్రామాల్లో రీసర్వే చేశారు. అయితే ఈ రీసర్వేకి సంబంధించి తప్పుడు సర్వే జరిగిందంటూ దాదాపు 2,79,148 మంచి ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తాం. 33 రోజులపాటు రెవెన్యూ సదస్సులు జరుగుతాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత మనం తీసుకోవాలి. నా దగ్గరికి ఒక్క పిటిషన్ కూడా రాని రోజున సమర్థవంతంగా పని చేసినట్టు లెక్క అని అన్నారు. ఒకవేళ నా దగ్గరికి ఒక పిటిషన్ వచ్చినా.. అది పరిష్కారం చేయలేని సమస్య అయి ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి గ్రామంలో రెవెన్యూ మ్యాపు, ప్రభుత్వ, ప్రైవేటు భూములన్నింటినీ ప్రదర్శిస్తున్నాం. అభ్యంతరాలుంటే చెప్పమంటున్నాం. ఎస్ఎల్ఆర్, ఆర్ఆర్, 1బీ రిజిస్టర్, 22ఏ జాబితా అన్నింటినీ పారదర్శకంగా పెడుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు. భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసుల పేర్ల నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వేలో రికార్డు అయిన తప్పులు, భూకబ్జాలు, అసైన్డ్ భూముల పరాధీనం, నిషిద్ధ భూములు, 22ఏ నుంచి తొలగింపు.. వీటన్నింటినీ పరిశీలిస్తాం. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం. ఒకసారి రికార్డు అప్‌డేట్ అయిన తర్వాత పట్టాదారు పాస్ పుస్తకాలిస్తాం. క్యూఆర్ కోడ్ కూడా పెట్టి, జియో ట్యాగింగ్ కూడా చేస్తామని వివరించారు. ఎప్పటికప్పుడు రికార్డులను పరిశీలించుకునే అవకాశం లభిస్తుందన్నారు. నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకొని అన్నింటినీ పూర్తిచేస్తామని తెలిపారు. మీ ఇంటి జాగా మీకిచ్చే బాధ్యత మాది:ఇక్కడ గ్రామంలో బీసీ కాలనీ.. అతిపెద్ద సమస్య.. 176 ఇంటి జాగాలు.. ఎన్టీఆర్ గారి హయాంలో ఇచ్చాం. ఈరోజు ఈ జాగాలను 22ఏకి ఎక్కించి ఇది మీ భూమి కాదు.. ప్రభుత్వ భూమి అని చెప్పి ఇబ్బందిపెట్టే పరిస్థితికి వచ్చారు. మీ అందరికీ ఒకటే హామీ ఇస్తున్నాం.. మీకు భేషరతుగా పట్టాలు ఇచ్చే బాధ్యత మేము తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. 22ఏ జాబితాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చట్టపరంగా పరిశీలించి చేసి వారిపట్టాలు వారికిచ్చేలా చేస్తాం. ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనేది తన ఆలోచన అని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారు.

# గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

ప్రజాభూమిప్రతినిధి,సాలూరు

దశాబ్దాల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న అల్లూరి, పార్వతీపురం జిల్లాల్లోని కొన్ని గ్రామాల ప్రజలు సమస్యలకు ఇక ముగియనున్నాయి. గ్రామాల్లో సరైన రోడ్లు లేక గత 3 ఏళ్లలో దాదాపు 21 డోలి మోతలు జరిగాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో ఆ గ్రామాల్లో రొడ్లు నిర్మించనున్నారు. అయితే ఈ రహదారుల నిర్మాణంతో డోలీ కష్టాలకు ప్రభుత్వం ముగింపు పలకనుంది.రెండున్నర ఏళ్లలో గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆరు నెలల్లో ప్రణాళిక తయారుచేసి పనులు ప్రారంభిస్తామనీ హామీ ఇచ్చారు. శుక్రవారం మన్యం, పార్వతీపురం జిల్లాల్లో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన పవన్ కల్యాణ్ రోడ్ల నిర్మాణానికి మక్కువ మండలం బాగుజోలు నుంచి శ్రీకారం చుట్టారు. బాగుజోలు - సిరివరం రహదారికి రూ.9 కోట్ల అంచనాతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. రహదారి నిర్మాణానికి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో పవన్ మాట్లాడుతూ గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా గిరిజనుల బాగు కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. 4 వేల గిరిజన తండాల్లో రోడ్లు వేయాలని సీఎంను అడిగానని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అలానే గిరిజన పిల్లలంతా బాగా చదువుకోవాలని పవన్ కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్నా ఇప్పటికీ ఇక్కడ రోడ్లు వేసుకోలేకపోయాం కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో కొత్తగా రోడ్లు నిర్మించుకుంటున్నామని వెల్లడించారు. 2017లో గిరిజన ప్రాంతాల్లో తిరిగినప్పుడు కొన్ని సమస్యలు చూశానని తాగునీరు, రోడ్లు లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాతావరణం అనుకూలించక పోయినా... చిరుజల్లులు తడిపేస్తున్నా.. మన్యంలో డోలీ మోతల కాలం చెల్లాలనే లక్ష్యంతో పవన్ మన్యంలో అడుగుపెట్టారు. కొండలు, గుట్టలను లెక్క చేయలేదు. సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలం, పనసభద్ర పంచాయతీలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇకపై గిరిజన గ్రామాల్లో డోలీల బాధలు ఉండకూడదు అనే లక్ష్యంతో 55 గిరిజన ప్రాంతాలను కలిపేలా రూ.36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ మేర రహదారుల నిర్మాణం పునాది వేశారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి కాగానే , 3,782 మంది గిరిజనుల డోలీ కష్టాలు తీరుతాయి.ఔను ఇన్ని దశాబ్దాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ఈ ప్రాంతాల్లో, గత 3 ఏళ్లలో దాదాపు 21 డోలి మోతలు జరిగాయి. ఇక పవన్ గిరిజనలు పడే వ్యథను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులతో మాట్లాడుతూ, ఏటా రూ.50కోట్ల బడ్జెట్తో మన్యంలోని రోడ్లను అనుసంధానం చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పాడేరు, రంపచోడరం. అన్ని ప్రాంతాలను అనుసం ధానం చేయటానికి రూ. 350 కోట్లు తో ప్రతిపాదన తీసుకువచ్చామని వివరిం చారు. అన్ని పనులు చేస్తాం, మీ సహకారం కావాలి. ఈ విజయనగరం జిల్లా చూస్తుంటే, అడవుల్లో ఇంత సుందర ప్రాంతంలో పుట్టిన మీరు అదృష్టవంతులు. మిమ్మల్ని చూసి అసూయ కలిగింది. మీకు బడి కావాలి. ముందు చదువు. తరువాత భగవంతుడు గుర్తుకు వస్తాడు. అప్పుడే గుడి. నిరంతరం మీకు అందుబాటులో ఉంటాను. వర్షంలో తడుస్తున్నారు. రోడ్డులేక బాధ పడుతురు. మీరు పడిన బాధను స్వయంగా తెలుసుకున్నాను. మీకోసం పని చేసే సమూహాన్ని గెలిపించారు. ఐ లవ్ యూ టూ. మీకు చెప్పినంత ఐలవ్ యూ నా బిడ్డలుకు చెప్పలేదు, అని పవన్ కళ్యాణ్ అనగానే యువత కేరింతలు కొట్టారు. అధికారం ఉన్నా లేకపోయినా మీ ప్రేమ కు రుణగ్రస్తుడిని. అందుకే భగవంతుడిని ప్రార్థించాను, . దారిలో వస్తూ కష్టాలు తీర్చే శక్తి ఇవ్వండి అని సవర పూలమాంబ తల్లిని అడిగా అని పవన్ కళ్యాణ్ అన్నారు.

## గత ప్రభుత్వ రాక్షస పాలనతో రాష్ట్రం అభివృద్ధిలో 30 ఏళ్లు వెనక్కెళ్లింది

మొదటిపేజీ తరువాయి

ఒక్క కుప్పం మాత్రమే కాదు...ప్రతి జిల్లాను హబ్ గా తయారుచేస్తారు. మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యం:డ్వాక్రా ఏర్పాటుతో మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యారు. బ్యాంకు లావాదేవీలు స్వయంగా చేయగలుగుతున్నారు. మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాము. మహిళా పారిశ్రామిక వేత్తల కోసం కుప్పం మండలంలో ఎలీప్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా మహిళలు ఉద్యోగాలు చేయడమే కాదు..ఉపాధి పొంది మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారు. గత ఐదేళ్లలో కుప్పం నుంచి ఎంతోమంది ఉద్యోగాల కోసం, బతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. ఇక ఆ పరిస్థితి ఉండదని హామీ ఇస్తున్నాను. ఇప్పటికే మేము మహిళల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించి టైలరింగ్ పలు వాటిలో శిక్షణ ఇస్తున్నాము. అంతకుముందు అడవిబూదుగూరులోని జడ్పీ స్కూల్ విద్యార్థులతో భువనేశ్వరి ముచ్చటించారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.

## అనుమాన స్పద స్థితిలో యువకుడి మృతి

ప్రజాభూమి పలాస:





పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో చిన్నబడం గ్రామంలో శుక్రవారం ఉదయం ఆట్టడ మురళి (26) అనే యువకుడు చెట్టుకి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఇంటికి సమీపంలో చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు స్థానికులు చెప్పిన సమాచారం మేరకు మురళి గ్రామానికి చెందిన ఒక యువతిని ప్రేమించి ఇరు కుటుంబాలకు తెలియకుండా దూరంగా వెళ్లి 2022లో పెళ్లి చేసుకున్నాడు యువతి తల్లిదండ్రులు ఈ వివాహాన్ని అంగీకరించకపోవడంతో ఇద్దరూ రెండు నెలలపాటు గ్రామానికి దూరంగా ఉన్నారు గ్రామానికి తిరిగి వచ్చిన తర్వాత మురళి ఇంటి నుంచి యువతిని ఆమె తల్లిదండ్రులు తీసుకువెళ్లిపోయారు అప్పటినుంచి వీరి మధ్య వైరం నడుస్తుంది అక్టోబర్ లో యువతి తిరిగి భర్త మురళి వద్దకు వచ్చేసింది అత్తవారింటికి వచ్చిన తర్వాత మళ్లీ యువతిని ఆమె తల్లిదండ్రులు తీసుకెళ్లిపోయారు ఆ తర్వాత తిరిగి రాలేదు మురళి ఎలక్ట్రీషియన్ గా ప్లంబర్ గా పనిచేస్తూ స్వయం ఉపాధి పొందుతున్నాడు మురళి తల్లిదండ్రులు చిన్న కారు రైతులు యువతి తల్లిదండ్రులు ఆర్థికంగా స్థితి మంతులు దీంతో ఈ ప్రేమ వివాహాన్ని మొదటి నుంచి యువతి తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నట్టు గ్రామంలో చర్చ సాగుతుంది ఈ సందర్భంలోనే మురళి ఇంటికి సమీపంలో చెట్టుకి ఉరివేసుకొని మృతి చెందడంపై గ్రామంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు మురళి ఆత్మహత్య చేసుకునే మనస్తత్వం కాదని చెబుతున్నారు యువకుడి మృతిపై స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు కాగా ఇటీవల ఆ గ్రామానికి చెందిన బడ్డ నాగరాజును హత్య చేసేందుకు బీహార్ నుంచి సుపారి గ్యాంగ్ వచ్చి పోలీసులకు చిక్కడం గ్రామానికి చెందిన వారి ప్రమేయం ఉన్నట్టు కొందరిని అదుపులోకి తీసుకోవడం ఇటీవల రాష్ట్రంలో చర్చనీయాంశం అయింది ఇప్పుడు గ్రామానికి చెందిన యువకుడు చెట్టుకు వేలాడుతూ మృతి చెందడంపై గ్రామంలో ఏమి జరుగుతుందో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి మృతిని తల్లిదండ్రులు మాత్రం తమ కుమారుడిది ఆత్మహత్య కాదని హత్య చేసి చెట్టుకి వేలాడదీశారని ఆరోపిస్తున్నారు న్యాయం కోసం మురళి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు

# హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత

హరియాణా:ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా (89) శుక్రవారం కన్నుమూ శారు. గురువారం రాత్రి ఆయనకు గుండె పోటురాగా, ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ఆయనను వైద్యులు రక్షించలేకపోయారని పార్టీ అధికార ప్రతినిధి తెలిపారు.మాజీ ఉపప్రధాని దేవీలాల్ కుమారుడైన ఓం ప్రకాశ్ చౌతాలా హరియాణాకు ఐదు సార్లు (1989 నుంచి 2005 వరకు) ముఖ్యమంత్రిగా పనిచేశారు.హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు."చౌతాలా చాలా ఏళ్లుగా రాష్ట్ర రాజకీ యాల్లో చురుగ్గా పని చేశారు. తన తండ్రి దేవీ లాల్ పనులను మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేశారు" అని ఎక్స్ వేదికగా మోదీ ట్వీట్ చేశారు.

**ఆయన లోటు తీర్చలేనిది!**

ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపై హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ట్వీట్ చేశారు. 'చౌతాలా మరణం చాలా బాధాకరం. ఆయనకు నా నివాళులు. ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, సమాజానికి సేవ చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు' అన్నారు.

**నాకు అన్నలాంటివారు!**

ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల హరియాణా మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు."ఓం ప్రకాశ్ చౌతాలా సీఎంగా ఉన్నప్పుడు నేను లోక్‌సభ సభ్యునిగా ఉన్నాను. మా మధ్య మంచి స్నేహ సంబంధం ఉండేది. చౌతాలా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఆయన ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండేవారు. ఆయన ఇంత తొందరగా మనల్ని విడిచి వెళ్లిపోతారని నేను ఊహించలేదు. ఆయన చాలా మంచి వ్యక్తి, నాకు పెద్దన్నయ్య లాంటి వారు" అని అన్నారు.

**ఆయన ఆత్మకు శాంతి కలగాలి!**

'ఓం ప్రకాశ్ చౌతాలా మరణవార్త చాలా బాధాకరం. ఆయన హరియాణాకు, దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు.

**ఓం ప్రకాశ్ చౌతాలా ప్రస్థానం**

హరియాణాలో చౌతాలా కుటుంబం చాలా పేరున్న రాజకీయ కుటుంబం.మాజీ ప్రధాని చౌదరీ దేవీలాల్ ఐదుగురు సంతానంలో ఓం ప్రకాశ్ చౌతాలా పెద్దవారు.ఓం ప్రకాశ్ చౌతాలా 1935 జనవరి 1న జన్మించారు. ఓం ప్రకాశ్ చౌతాలకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య స్నేహ లత ఐదేళ్ల క్రితమే చనిపోయారు. ప్రాథమిక విద్య తరువాత చౌతాలా చదువు మానేశారు. టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం సమయంలో ఆయన తిహాఢ్ జైలుకు వెళ్లారు.

అప్పుడే 82 ఏళ్ల వయస్సులో ఆయన 10వ తరగతి, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.2021లో జైలు నుంచి విడుదలైన ఆయన మళ్లీ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. చౌతాలా పెద్ద కుమారుడైన అజయ్ సింగ్ చౌతాలా కూడా టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభ కోణంలో నేరస్థుడిగా తిహాఢ్ జైలుకు వెళ్లారు.

తరువాత ఆయన ఎంపీ కూడా అయ్యారు. తరువాత తమ పార్టీతో విభేదించి 2018 డిసెంబర్‌లో జననాయక్ జనతా పార్టీని స్థాపించారు. ఈయన కుమారులు దుష్యంత్, దిగ్విజయ్ జేజేపీ పార్టీ నేతలుగా కొనసాగుతున్నారు. వీరిలో దుష్యంత్ చౌతాలా హరియాణా ఉపముఖ్యమంత్రిగా పని చేశారు.

చౌతాలా చిన్న కుమారుడు అభయ్ సింగ్ చౌతాలా ఇండియన్ నేషనల్ లోక్ దళ్ సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఈయన కుమారుడు అర్జున్ ఎమ్మెల్యేగా ఉన్నారు.చౌతాలాకు చెందిన ఐఎన్ఎల్డీ పార్టీ గతంలో బీజేపీతో కలిసి పనిచేసింది. 2005 నుంచి ఆ పార్టీ - అధికారానికి దూరంగానే ఉంది.

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మరో రెండు కీలక ఒప్పందాలు

ప్రజాభూమిప్రతినిధి,ఉండవల్లి

అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్-టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి.ఫిజిక్స్ వాలా ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో AI-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ ... యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్-అండ్-స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు.

**ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యం: నారా లోకేశ్**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టిసారిస్తుందని చెప్పారు. అధునాతన సాంకేతికత, విద్యను ఏకీకృతం చేయడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ కృషి చేస్తుందని చెప్పారు. ఏఐలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, నెక్స్ట్ జనరేషన్ నైపుణ్యాలకు మార్గం సుగమం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏపీ ఉన్నత విద్యలో చేయాల్సిన మార్పులపై TBI ప్రభుత్వానికి సలహా ఇస్తుంది. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే విద్యా విధానాలను గుర్తిస్తుంది. విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో తృతీయ విద్య ల్యాండ్ స్కేప్ ను మెరుగుపర్చడానికి కృషిచేస్తుంది. ఏపీలో సమగ్ర, స్థిరమైన ఆర్థికవృద్ధి వేదిక ఏర్పాటుకు అవసరమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ప్రస్తుత వ్యవస్థలో నైపుణ్య అంతరాలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాలను అమలుచేసేందుకు ఏపీ ప్రభుత్వంతో టీబీఐ కలసి పనిచేస్తుంది. ఇందుకు అవసరమైన సమగ్ర రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడంలో సహకరిస్తుంది.

అక్టోబర్,



## విలీన గ్రామాల పెండింగ్ పూర్తయ్యాకే కాకినాడ నగరపాలక సంస్థకు 65 డివిజన్లు గా ఎన్నికలు చేపడతారు పౌరసంక్షేమసంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడనగర పాలక సంస్థలో గంగనాపల్లి కి చెందిన ప్రాంతాలు 42వ డివిజన్ గా వున్న స్వామినగరం 48వ డివిజన్ గా వున్న టీచర్స్ కాలనీ కేసులు హైకోర్టులో వున్నాయి. వాటి పరిష్కారం పూర్తి కావాలంటే తూరంగి ఇంద్రపాలెం చీడిగ వాకలపూడి వలస పాకల రమణయ్య పేట విలీన గ్రామాల పెండింగ్ పరిష్కారం చేయాల్సి వుంది. ఈ అంశం మీద ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి కేసులున్న మున్సిపల్ కార్పోరేషన్ ప్రాంతాల విలీన గ్రామాల పెండింగ్ నివేదిక హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్ళే కార్యక్రమం చేపట్టింది. జనవరినెల ఆఖరులో వీటిని పరిష్కరించే అవకాశం కోర్టులో ప్రారంభం అవుతుంది. 14ఏళ్లుగా విలీన గ్రామాలకు రాయితీలు రావడం లేదు. ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. ఇందుకు గల ప్రధాన కారణం విలీన గ్రామాలను పంచాయతీ రాజ్ నుండి వేరు చేసిన ప్రభుత్వ గెజిట్ కారణంగా వాటి విలీనం పూర్తి చేయడంలో టెక్నికల్ ప్రోబ్లం ఏర్పడింది. ప్రస్తుతం వాటిని పరిష్కరించే కార్యక్రమం జరగాల్సి వుంది. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ గారు నివేదిక ఇచ్చారు. పంచాయతీ రాజ్ నుండి వేరు చేసిన గ్రామాలను వెనక్కి తీసుకు వెళ్లి పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అధికారం ప్రభుత్వానికి లేదు. ఈ విషయంలో హైకోర్టు ద్వారా పెండింగ్ పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఏర్పడనుంది. విలీన గ్రామాలతో రాజమహేంద్రవరం కాకినాడ ఎన్నికలు కొత్త సంవత్సరం మే నెలలో జరిగే అవకాశం వస్తుంది. కాకినాడ కార్పోరేషన్ 65డివిజన్ల మేరకు ఏర్పడే అవకాశం వుంటుంది. ఇటీవల సోషల్ మీడియాలో కాకినాడ ఎన్నికలు జరిగిపోతాయని పాత డివిజన్లు పాత రిజర్వేషన్లు ప్రకారం వుంటాయాని తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్న విషయం మీద ప్రభుత్వ వర్గాల్లో వాకబు చేయగా హైకోర్టు దృష్టికి ప్రభుత్వ నివేదిక వెళ్ళిన తరువాత విలీన గ్రామాలతో కాకినాడ ఎన్నికలు నిర్వహించే విషయం తెలుస్తుందని సమాచారం గ్రహించడం జరిగింది. ఒకసారి రిజర్వేషన్ చేసిన డివిజన్లకు మరల అదే రిజర్వేషన్ వుండే విధానం వుండదు. కోర్టు కేసులు తేలకుండా ఎన్నికలు జరిపే అవకాశం లేదు. కాబట్టి కాకినాడ కార్పోరేషన్ కు ఎన్నికలు జరగక పోవడం వలన నిధులు రావడం లేదు కాబట్టి ఎన్నికలు వచ్చేస్తున్నాయన్న విషయం పూర్తి అవాస్తవం. ప్రజాహిత సమాచారం కోసం తెలియజేయడమైనది.

## జాతీయ స్థాయి ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో ప్రధమ స్థానం కైవసం చేసుకున్న గొడారిగుంట హైస్కూల్ విద్యార్థులను అభినందించిన కాకినాడ జిల్లా కలెక్టర్




ప్రజాభూమి, కాకినాడ

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ )2024 హేకతాన్ సైన్స్ ప్రాజెక్ట్ కంపిటీషన్ లో ఆంధ్రప్రదేశ్ కి చెందిన కాకినాడ జిల్లా, మదర్ థెరిసా మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్, గోదారిగుంట జాతీయ స్థాయిలో ప్రధమ స్థానం పొందిన సందర్భంగా విద్యార్థులను, సైన్స్ టీచర్%ఖ=ా% చంద్రారెడ్డి గారిని అభినందించిన కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి తొలుత ఈ పోటీకి ఎంపికైన 7000 ప్రాజెక్ట్స్ దరఖాస్తులు పరిశీలించి 117ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక చేశారని, వీటిలో o2 కేటగిరీ లో ఆంధ్రప్రదేశ్ కి చెందిన కాకినాడ మదర్ తెరెస పాఠశాల ప్రథమ స్థానం కైవసం చేసుకుని,కాష్ ప్రైజ్ మనీ ?30,000 గెలుచుకుందనిఎంపికైన ప్రాజెక్టులు మినిస్ట్రీ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కి పంపుతారని దీనిపై మరింత పరిశోధనజరుగుతుందని చంద్రారెడ్డి తెలియజేసారు ఈ బహుమతులు అస్సాం సైన్స్ %ఛ% టెక్నాలజీ మినిస్టర్, మరియు లిఇస్రో చైర్మన్ సోమనాధ్, %జూ×=% డైరెక్టర్ ఎన్. కలై సెల్వి చేతుల మీదుగా %××ు% గౌహతి(అస్సాం) లో నవంబర్ 30,డిసెంబర్ 23 (3రోజులు)జరిగిన కార్యక్రమం లో అందుకున్నట్లు మెంటార్ గా వ్యవహరించిన సైన్స్ టీచర్ కడింశెట్టి రామ సూర్యచంద్రారెడ్డి తెలియజేసారు ఈ ప్రాజెక్ట్ వర్క్ ప్రెసెంట్ చేసిన విద్యార్థులు గేదెల బిందు(టీం లీడర్), ఆరెళ్ల దీపిక, ఆనల ప్రవల్లికతో పాటు ఇన్స్పైర్ నేషనల్ 2023 ఢిల్లీ కి ఎంపికైన గుత్తుల అనుష్కను, మెంటార్ గా వ్యవహరించిన చంద్రరెడ్డి గారిని కాకినాడ జిల్లా కలెక్టర్ గారు అభినందించారు గోడారిగుంట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికి మా పాఠశాల విద్యార్థులు స్టేట్ లెవెల్ కి 11 పర్యాయాలు, జాతీయ స్థాయికి 3 పర్యాయాలు సైన్సు పోటీలలో ధీటుగా నిలబడి విజేతలుగా నిలిచారని గైడ్ టీచర్ చంద్రారెడ్డి గారి కృషిని అభినందించారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసు, మాథ్స్ స్కూల్ అసిస్టెంట్ సిహెచ్ వి రమణ పాల్గొన్నారు

## పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

### పోలీస్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి

### ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులపై న్యాయ, హెూం మంత్రుల సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల కోర్టు కేసుల పరిష్కారంపై న్యాయశాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరు పై ముఖ్య అధికారులతో మంత్రులు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రులు ఫరూక్, అనిత మాట్లాడారు. కేసుల తీవ్రతను బట్టి, ఏ ఉద్దేశ్యంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నాయో అందుకు అనుగుణంగా ఆయా కోర్టుల్లోని కేసులు ఎక్కువ కాలం కొనసాగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేటట్లుగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.అవసరమైతే రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశానుసారం సమన్వయం తో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయ పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ కోర్టు, ప్రత్యేక కోర్టులు మరింత వేగంగా పనిచేయాలని సూచించడం జరిగింది. సమీక్ష సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, హెూం శాఖ కార్యదర్శి తదితర ముఖ్యమైన అధికార బృందం పాల్గొన్నారు.

## 23న విజయవాడలో క్రిస్మస్ తేనేటి విందు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

విజయవాడలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన ప్రభుత్వం తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. లబ్బీపేట ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తేనేటి విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తేనేటి విందు కార్యక్రమానికి క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు

## నూజివీడు ఏరియా ఆసుపత్రిని నెంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా

**ఏరియా ఆసుపత్రిలో సిటి స్కాన్ ఏర్పాటు, మౌలిక సదుపాయాలు అందిస్తా**

**అత్యవసర చికిత్స కోసం వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు**

**కొత్త భవనాన్ని జనవరి,7వ తేదీన ప్రారంభిస్తా- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**

ఏలూరు/నూజివీడు,



నూజివీడు ఏరియా ఆసుపత్రికి వచ్చే ఏ ఒక్క రోగి ఇబ్బంది పడకుండా అత్యుత్తమ వైద్య సేవలందించేలా నూజివీడు ఏరియా ఆసుపత్రిని ఏలూరు జిల్లాలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం నూజివీడు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం పెంచేలా పనిచేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. అత్యవసర చికిత్స కోసం నూజివీడు ఏరియా ఆసుపత్రి కి వచ్చిన ఏ రోగి ని ఇతర ఆసుపత్రులకు పంపకుండా అత్యుత్తమ వైద్య సేవలందించేలా సిబ్బంది పనిచేయాలని, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రికి అవసరమైన సిటి స్కాన్ యంత్రాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపితే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తో మాట్లాడి మంజూరయ్యేలా చూస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. నూజివీడు నియోజవర్గ పరిధిలో విస్తృతంగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకువెళ్లాలన్నారు. వైద్య శిబిరాలలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ లో ఆసుపత్రిలో చేసిన చికిత్సలకు 2. 30 కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలు కింద అందాయని, మరిన్ని చికిత్సలు చేసినట్లయితే, ఆ పథకం నుండి వచ్చే ప్రోత్సాహకాలతో ఆసుపత్రికి మరిన్ని వైద్య పరికరాలు, వసతులు కల్పించు కోవచ్చన్నారు. వచ్చే సంవత్సరం ఎన్టీఆర్ వైద్య సేవ చికిత్సల ప్రోత్సాహకాల లక్ష్యాన్ని 6 కోట్ల రూపాయలుగా నిర్దేశించుకుని ఎన్టీఆర్ వైద్య సేవ చికిత్సలు పెద్దఎత్తున చేయాలన్నారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిలో కొత్త భవనం నిర్మించి 7 నెలలు అయినప్పటికీ ఇంకా వినియోగంలోకి తీసుకురవకపోవడంపై అధికారులను మంత్రి ప్రశ్నించారు. ఫినిషింగ్ పనులు ఉన్నాయని ఈ నెలాఖరు నాటికి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అధికారులు తెలియజేయడంతో జనవరి, 7వ తేదీన వైద్య ఆరోగ్య శాఖామంత్రితో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా నూజివీడు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మంత్రి పార్థసారథి, సభ్యులుగా ఇళయరాజా, ఎం. వెంకట కామేష్, డా. ఝాన్సీరాణి, సబ్ కలెక్టర్ సమరం రాజ్, డా. నాదెండ్ల శ్రీకాంత్, గొల్ల దుర్గ దేవి, మెంబెర్ కన్వీనర్ గా డా. నరేంద్ర సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, ఏపి ఎం ఐ డిసి ఈ కె. నాగార్జున, డా. శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్ ఆర్. వెంకటరామిరెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ)పై అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై దృష్టిపెట్టండి..**

**పీఎం దిశ సర్టిఫికేషన్ కోర్సు సూచికల ప్రగతికి కృషిచేయాలి.**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో అభివృద్ధి ప్రణాళికల అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించి, మంచి ఫలితాలు సాధించడం జరిగిందని.. ఇదేవిధమైన కార్యాచరణతో పాటు ప్రత్యేక అవసరాలున్న చిన్నారులపై దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం ఆకాంక్షిత జిల్లాలు, బ్లాక్‌లలో పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వర్చువల్ సమావేశానికి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. అధికారులతో కలిసి కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం నుంచి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్‌లో 500 ఆకాంక్షిత బ్లాకులను ఎంపిక చేయగా.. ఈ జాబితాలో ఎన్‌టీఆర్ జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం,పెనుగంచిప్రోలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సంపూర్ణతా అభియాన్ చొరవ కింద ప్రధానంగా గర్భిణీల రిజిస్ట్రేషన్, వారికి ఆరోగ్యం పరంగా అవసరమైన సేవలు అందించడం, పోషకాహారం అందించడంబీ హైపర్ టెన్షన్, మధుమేహం స్క్రీనింగ్, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందించడం, ఎస్‌హెచ్‌జీలకు రివాల్వింగ్ ఫండ్ తదితరాలపై ఈ ఏడాది జులై 1 నుంచి మూడు నెలల పాటు ప్రత్యేకంగా కృషిచేయడం జరిగింది. ఈ నేపథ్యంలో నీతి ఆయోగ్ సీఈవో మంచి ఫలితాలు చూపిన బ్లాకులను అభినందిస్తూ రివార్డు మొత్తాన్ని త్వరలో అంద జేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా నిధుల వినియోగం, ఎన్ఎఫ్ఎస్ ప్లాట్‌ఫాం తదితరాలతో పాటు ఆకాంక్షిత బ్లాకు స్థాయిలో భవిష్యత్తు కార్యాచరణపైనా దిశానిర్దేశం చేశారు.అనంతరం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో పాటు 9 రంగాలు, 40 సూచికల్లో వివిధ సూచికల ప్రగతికి అధికారులు సమన్వయంతో పనిచేసి, మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించడంలో ముమ్ముందు ఇదేస్థాయి చొరవ చూపాలన్నారు. 40 కీలక సూచికల ప్రగతికి సంబంధించి జాతీయ, రాష్ట్ర, బ్లాక్ స్థాయి గణాంకాలను సంగ్రహించి విశ్లేషించాల న్నారు. ప్రధానమంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరత అభియాన్ (పీఎం దిశ) సర్టిఫికేషన్ కోర్సు సూచికల్లో ప్రగతికి అధికారులు సమన్వయంతో కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో సీపీవో వై.శ్రీలత, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సునీత శర్మ, ఇబ్రహీంపట్నం బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, పెనుగంచిప్రోలు బ్లాక్ కోఆర్డినేటర్ బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట కమ్యూనికేషన్ ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు

- **భవానీ దీక్షా విరమణల విజయవంతానికి ప్రణాళికాయుత చర్యలు**
- **ఎలాంటి అంతరాయం లేని డిజిటల్ సేవలు అందించేందుకు కృషి**
- **ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



గత అనుభవాలను విశ్లేషించి, లోపాలను సరిదిద్దుతూ ఈసారి భవానీ దీక్షా విరమణలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అదేవిధంగా ప్రభుత్వ ఏర్పాట్లలో అంతరాయం లేని డిజిటల్ సేవలు అందించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో టెలికం నెట్‌వర్క్-ఇంటర్నెట్ సేవల ప్రొవైడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే భవానీ దీక్షా విరమణల కార్యక్రమానికి పటిష్ట కమ్యూనికేషన్ ప్రణాళికను అమలుచేస్తున్నామని.. డిజిటల్ సేవల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చేస్తున్న ఏర్పాట్లలో టెలికం సంస్థలు కీలక భాగస్వాములు కావాలని సూచించారు. మరింత మెరుగ్గా భక్తులకు సేవలందించేందుకు, దీక్షా విరమణల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వివిధ సాంకేతిక ఉపకరణాలు, ఆన్‌లైన్ వ్యవస్థలను ఉపయోగించడం జరుగుతోందని, వీటికి తప్పనిసరిగా అంతరాయం లేని నెట్‌వర్క్ సేవలు అవసరమవుతున్నారు. డ్రోన్లు, రకరకరాల యాప్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్.. తదితరాలు పూర్తిస్థాయి ఫలితాలు ఇవ్వాలంటే సమర్థవంతమైన నెట్‌వర్క్ సేవలు అవసరమన్నారు. అదేవిధంగా భక్తుల ఆన్‌లైన్ కార్యకలాపాలకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉన్నందున టెలికం నెట్‌వర్క్ ప్రొవైడర్లు ఆయా ప్రాంతాల్లో టవర్ల సామర్థ్యాన్ని పెంచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.సమావేశంలో డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, ఏపీఎస్ఎఫ్ఎల్, బీఎస్ఎన్ఎల్, రిలయన్స్ జియో తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారుల జాడను ఇట్టే కనిపెట్టే యాప్

- **కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చొరవతో అందుబాటులోకి..**
- **భవానీ దీక్షల విరమణల్లో సేవలందించనున్న ఆన్‌లైన్ వ్యవస్థ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అంతవరకు సరదా సరదాగా గడిపిన ఆ కుటుంబంలో ఒక్కసారిగా పెద్ద అలజడి.. తమతో పాటు ఉన్న నాలుగేళ్ల చిన్నారి అకస్మాత్తుగా కనిపించకపోయే సరికి అంతులేని ఆవేదన! తిరిగి ఆ చిన్నారి చెంతకు చేరేవరకు ఒకటే కలవరం.. ఇలాంటి పరిస్థితులు ఉత్సవాల సమయాల్లో చూస్తుంటాం!

ఇలా తప్పిపోయిన చిన్నారుల సమాచారాన్ని వారి తల్లిదండ్రులకు సత్వరం తెలియజేప్పేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలతో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎస్)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు జరగనున్నాయి. దాదాపు అయిదారు లక్షల మంది ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరవుతారు. ఈ సమయంలో దురదృష్టవశాత్తు తప్పిపోయిన చిన్నారుల జాడను ఇట్టే తెలుసుకునేందుకు సీఎంఎస్ యాప్‌ను ఉపయోగించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా చిన్నారుల వివరాలను నమోదు చేసి, చేతికి క్యూఆర్ బ్యాండ్ వేస్తారు.. పిల్లలు తప్పిపోయిన సందర్భంలో భద్రత, ఉత్సవాల సిబ్బంది లేదా ఎవరైనా సరే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు ఆ పిల్లల సమాచారం తెలుస్తుంది.

%ూ=% కోడ్ స్కాన్ చేసిన తర్వాత, పిల్లల పేరు, తల్లిదండ్రుల పేరు, తల్లిదండ్రుల ఫోన్ నంబర్, తల్లిదండ్రులతో ఫోన్ కాల్ చేయడానికి లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించడానికి ఆప్షన్లు చూపిస్తుంది. దీంతో తేలిగ్గా చిన్నారులను వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ సీఎంఎస్ పనితీరును పరిశీలించారు. చేయాల్సిన మార్పులపై అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నొవేషన్స్ సీఎండీ అనీల్ కుమార్‌కు సూచనలు చేశారు. ఈ ఆన్‌లైన్ వ్యవస్థపై ప్రజలు కూడా అవగాహన పెంపొందించుకోవాలని.. ఎక్కడైనా తప్పిపోయిన చిన్నారులు కనిపిస్తే వెంటనే క్యూఆర్ బ్యాండ్‌ను స్కాన్ చేసి.. సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరవేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

## రహదారి విస్తరణలో నష్టపరిహారం పెంచండి అంటూ వినతి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి తాటియాకుల గూడెం నుండి పోలవరం జాతీయ రహదారి లో ఇల్లు అలాగే స్థలాలు కోల్పోతున్న బాధితులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి వినతిపత్రం అందజేశారు.365 జాతీయ రహదారి కి ఇచ్చే నష్ట పరిహారం సరిపోదంటూ ఆవేదనవ్యక్తం చేశారు.ఇచ్చే పరిహారం న్యాయం గా ఇస్తే సంతోషం గా స్వీకరిస్తాం అంటూ బాధితులు ఆవేదనవెల్లబుచ్చారు.నష్ట పరిహారం పెంచేందుకు జిల్లా కలెక్టర్ అలాగే జేసి ద్రుష్టి పెట్టాలని ఎమ్మెల్యే ని బాధితులు కోరారు.స్థానికులు శాసనసభ్యులకు వింత పత్రం అందజేశారు. ఇప్పటికే చర్చించామని నష్టపరిహారాన్ని పెంచడానికి అవకాశం ఉంటే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పారిశుద్ధ్య కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి: సిపిఐ డిమాండ్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పారిశుద్ధ కార్మికుల బకాయిలను వెంటనే కూటమి ప్రభుత్వం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బుట్టాయగూడెం మండల సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం బుట్టాయిగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏఐటీయూసీ యూనియన్ తరపున ఆందోళన చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బేత కిషోర్ మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి పారిశుద్ధ కార్మికుల జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు కార్మికుల యొక్క జీతాలు చెల్లించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. కార్మికులకు వెంటనే జీతాలను చెల్లించి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, పిఎఫ్ ను కూడా సకాలంలో అందచేయాలనిడిమాండ్ చేశారు. ఆరోగ్యంతమైన సమాజ రూపకల్పనలో పారిశుద్ధ్య కార్మికులు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని, వీరిని చిన్న చూపు చూస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. జీతాలు చెల్లించలేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజు, మునేశ్వరరావు, ఏ ఐ టి యు సి నాయకులు కృష్ణ, వెంకటేశ్వరరావు, చిన్నబాబు, సుజాత, సత్యవతి, సుందరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఏ. ఫ్రాన్సిస్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అంకిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫ్రాన్సిస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమైనవని, ఈ వ్యాఖ్యలు అంబేద్కర్ ను అభిమానించే బారత దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న దళిత బహుజనులను కించపరచదమేనని అన్నారు. పార్లమెంటు సాక్షిగా బహిరంగంగా డా.బిఆర్.అంబేద్కర్ ని అవమానించడం అంటే పార్లమెంటుని, రాజ్యాంగాన్ని అవమానించడమే అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఎన్నికైన వ్యక్తి రాజ్యాంగ నిర్మాతని కించపరచడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ ఘటనను దేశ ప్రజలందరూ ఖండించాలని కోరారు. సమాజంలో అంటరానితనం, కుల వివక్ష పోవాలని, సామాజిక అసమాన తలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప ఉత్తమ దేశ భక్తుడు, మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. మనువాదులు, సంఘపరివార్ శక్తులు అంబేద్కర్ పై ద్వేషాన్ని, విష భావజాలాన్ని బయటపెట్టారని అన్నారు. అందులో భాగంగానే అధికారంలో ఉంటూనే రాజ్యాంగాన్ని, పార్లమెంటుని, చట్టాలను కించపరుస్తున్నారన్నారు. సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని దెబ్బతీస్తూ మను ధర్మాన్ని ముందుకు తెస్తూ ప్రజల భవిష్యత్తుని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను తక్షణం పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా ను భర్తరఫ్ చేసేవరకు ఈ ఉద్యమం ఆగదని నాయకులు హెచ్చరించారు.కార్యక్రమంలో దళిత నాయకులు టీ. రాజు, శివ, ప్రసాద్, రఘు, వేణు, కె.రాజశేఖర్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సులు


ప్రజాభూమి,టి.నరసాపురం.



ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వాధికారుల ద్వారా అర్జీలను స్వీకరిస్తోంది. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అనేక కార్యక్రమాలను రూపొందిస్తుంది. దీనిలో భాగంగా టి.నరసాపురం మండలం, ఏపిగుంట గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో టి నరసాపురం మండల తహశీల్దార్ టి ఎస్ సాయిబాబాతో పాటు జనసేన టి నరసాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు పాల్గొని ప్రజలు, రైతుల సమస్యలను స్వీకరించిన సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది, జనసేన పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు లయన్స్ విజన్ చేయూత

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




నిరుపేద కుటుంబాలకు చెందిన సంపాదనపరుడు ప్రాణాంతక వ్యాధికి గురైతే దాని ప్రభావం మొత్తం కుటుంబం పై పడుతుందని వారిని ఆదుకోవాల నే దృక్పథంతో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని లయన్స్ జోన్ చైర్మన్ ఓం నమశ్శివాయ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో సభ్యురాలు లయన్ శంకరి సౌజన్యంతో నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారికి సహాయపడటం ద్వారా సేవాభావాన్ని అలవర్చుకుని అర్థవంతమైన జీవితాన్ని గడపాలని ఓం నమశ్శివాయ తెలిపారు. క్లబ్ అధ్యక్షురాలు ఎం వి ఎస్ ఎల్ ప్రసూన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీదేవి రెడ్డి, శ్రీవాణి, మీనాక్షి ,ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను అగౌరవపరిచిన అమిత్ షాను అన్నిపదవుల నుండి తొలగించాలి..

### ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం

ప్రజాభూమి,బుట్టాయగూడెం




రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ లో అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆదివాసీ విజ్ఞాన కేంద్రం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు కారం భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమానుద్దేశించి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, దర్ముల రమేష్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ను చట్టసభల్లో అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా పై ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. కేంద్రంలో బీజేపీ పాలనలో భారత రాజ్యాంగంపై దాడులు పెరిగాయన్నారు. రాజ్యాంగంను అమలు పరచవలసిన ప్రజా ప్రతినిధులే రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేయడం బీజేపీ పాలనకు సబబు కాదన్నారు.భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని అమలు చేసేలా బీజేపీ ప్రయత్నం చేస్తుందని విమర్శలు చేశారు.అంబేద్కర్ కొందరివారు కాదని అందరివాడని అన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డా బి ఆర్ అంబేద్కర్ కు, జాతి ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో కలసి వచ్చే ప్రజాసంఘాలతో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు నాగేశ్వరావు, చంద్రు బుల్లెమ్మ, తెల్లం వెంకటలక్ష్మి,గిరిజన జ్యోతి అధ్యక్షులు కూరం సత్యనారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉడతా వెంకటేశ్వరరావు,రైతు సంఘం నాయకులు కోర్స జలపాలు, వెట్టి వీరయ్య,యం నరేంద్ర, యం శ్రీదేవి,పి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయం చేయాలి :యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు డిమాండ్




ప్రజాభూమి,వేలేరుపాడు



డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలనిఫీజు రీయింబర్స్మెంట్ 2100కోట్లు వసతి దీవెన 1480 కోట్లు విడుదల చేయాలనియువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ, జీవో నెంబర్ 77 రద్దు చేయాలిఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం నుంచి రాలేదని విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా ఉంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలనిఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు మాట్లాడుతూ,ఎన్నికలకు ముందు యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేలేరుపాడు అంబేద్కర్ కూడలిలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ, సర్టిఫికెట్లు ఇవ కుండా కళాశాల యాజమాన్యులు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియ జేస్తున్నారు. అనంతరం ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. నారా లోకేష్ మా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యాశాఖ మంత్రి మాటను గాలికి వదిలేసి, విద్యార్థులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని ,ఆయా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బంధం నాగేశ్వరావు, నాయకులు బేతం మలి,కమ్మచిచ్చు కిరణ్, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు,గ్రామీణ వినియోగదారులకు,మహిళలకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక భరోసా.

### సిహెచ్.శ్రీనివాసులు, డిప్యూటీ రీజినల్ మేనేజర్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.




రైతులకు, గ్రామీణ వినియోగదారులకు, మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంక్ ఆఫ్ బరోడా భరోసాగా నిలుస్తుందని విజయవాడ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సిహెచ్. శ్రీనివాసులు అన్నారు. స్థానిక డిసిసిబి కల్యాణ మండపంలో శుక్రవారం బ్యాంక్ ఆఫ్ బరోడా బుట్టాయగూడెం శాఖ ఆధ్వర్యంలో కిసాన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసులు మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవసాయ, వ్యాపార తదితర రంగాలకు అందించే రుణ సదుపాయ పథకాలను వివరించారు. అన్ని రంగాలలో ఆర్థిక ప్రగతి సాధించడానికి బ్యాంక్ ఆఫ్ బరోడా వివిధ రకాలరుణ సదుపాయాలను కల్పిస్తుందని చెప్పారు. రైతులు, మహిళలు, గ్రామీణ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి బ్యాంకు నుండి లభిస్తున్న సేవలపైవివరాలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆర్థిక ప్రగతిలో బ్యాంక్ ఆఫ్ బరోడా పాత్ర తెలుసుకునే అందుకే ప్రతి ఏడాది కిసాన్ పక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, విజయవాడ రీజియన్ అగ్రికల్చర్ ఇంచార్జ్ ప్రదీప్ మాట్లాడుతూ రైతులకు బ్యాంక్ ఆఫ్ బరోడా అందించే వివిధ స్కీములను వివరించి, బ్యాంకు వినియోగదారుల సందేహాలకు సమాధానాలు అందించారు. బుట్టాయగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ మేనేజర్ ఎం నాగ శేషుబాబు మాట్లాడుతూ సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పలు సైబర్ నేరాలు జరిగే విధానాలనుసోదాహరణంగా వివరించారు.రైతు సంఘం నాయకులు ఎంట్రప్రగడశ్రీనివాసరావు, రాజేంద్ర బాబు మాట్లాడుతూ రైతులకు అందించే రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించవలసిందిగా కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలు మాట్లాడుతూ సుమారు 20 లక్షల రూపాయల రుణాలు అందుకున్నామని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధిస్తామని తెలిపారు. రుణాలను కూడా బ్యాంకు ద్వారా అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి. ముత్యాలరావు,బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్లు కోటేశ్వరరావు( జంగారెడ్డిగూడెం) షేక్ సలీం (దిప్పకాయలపాడు), పోతురాజు( జీలుగుమిల్లి), స్థానిక బ్యాంకు ఆఫ్ బరోడా సిబ్బంది పాల్గొన్నారు.

## సహజ ఇంధన వనరులు పొదుపుగా వాడుకోవాలి..

### జిల్లాలో ప్రతి ఇంటిపైన, కార్యాలయాలపైన సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు చర్యలు..
### జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో
### జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వెల్లడి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఇంధనం వనరులు భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమాల సందర్భంగా శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంధన పొదుపు అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాలను కాకినాడ జిల్లాలో కూడా గత ఏడు రోజులుగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో ఇంధన పొదుపుపై వివిధ అవగాహన కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా ఇంధనం వనరులు భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం కింద రాయితీపై సోలార్ ప్యానల్ అందిస్తుందన్నారన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇంటిపైన 100 చదరపు అడుగులు స్థలంలో ఒక కిలో వాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఒక కీలో వాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడానికి రూ.70 వేలు ఖర్చు అవుతుందని ఇందిలో 30 వేల రూపాయలు ప్రభుత్వం రాయితీస్తుందన్నారు. సగటున నెలకు వెయ్యి రూపాయలు కరెంటు బిల్లు వచ్చే గృహానికి ఒక కీలో వాట్ సోలార్ ప్యానల్ ద్వారా 330 రూపాయిలు మాత్రమే కరెంటు బిల్లు వస్తుదన్నారు. ఈ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సంవత్సరానికి సుమారుగా 8వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లాలో ప్రతి ఇల్లు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పైన సోలార్ ప్యానల్ ఏర్పాటను ఒక ఉద్యమంలా చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు అనుగుణంగా గ్రామాల వారిగా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసే ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఇంధన పొదుపుపై నిర్వహించిన అవగాహన ర్యాలీ కలెక్టరేట్ ఆవరణంలో ప్రారంభమై.. జిల్లా పరిషత్ జంక్షన్, జీజీహెచ్ రోడ్ మీదుగా బాలాజీ చెరువు వరకు సాగింది. "నేటి సత్సంకల్పం- రేపటి వెలుగుల సహకారం"బీ "కరెంటు ఆదా చేద్దాం - భవిష్యత్ తరాలకు భరోసానిద్దాం".. అంటూ సీబీఎం కళాశాల విద్యార్థులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నినాదలతో ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్, కాకినాడ పెద్దాపురం జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్ ఉదయ్ భాస్కర్, ఎ. ప్రభాకర్, వీరభద్రరావు, ఏడీఈలు, ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం లో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో విశాఖపట్నం మొదటి స్థానం




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురంలో పట్నంలో 19 20 తేదీలలో పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ఆర్ గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాలలో వార హోరీగా (రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్షిప్ విశాఖపట్నం జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. పిఠాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ మెన్ ఓవరాల్ ఛాంపియన్షిప్ విశాఖపట్నం మొదటి స్థానంలో రెండో స్థానంలో శ్రీకాకుళం జిల్లా నిలిచింది ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో 10 మంది బాక్సర్లు స్వర్ణ పథకాల సాధించిన బాక్సర్స్ జనవరి 6 నుండి 14వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయస్థాయి మెన్ బాక్సింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొంటారని ఆర్గనైజింగ్ సెక్రటరీ పి లక్ష్మణరావు తెలిపారు ఈ పోటీలకు బహుమతి ప్రధానం పిఠాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్ ద్రోణాచార్య అవార్డు డాక్టర్ ఐ వెంకటేశ్వరరావు ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ బి ఏ లక్ష్మణ్ దేవ్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు అలవరపు నగేష్. నల్ల శ్రీను నాళం స్వామి కేతవరపు కృష్ణ. రావుల రమేష్ వి రామన్న రాజు ఆర్ఆర్బీ హెచ్ ఆర్ హైస్కూల్ వైస్ చైర్మన్ సూర్యవతి భవాని బల్ల నవీన్ వంశీ . సాయి అఖిల్ కే చిన్నబ్బాయి జె ప్రసాదరావు పవన్ పాల్గొన్నారని ఆర్గనైజింగ్ సెక్రటరీ పి లక్ష్మణరావు తెలిపారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్ళి కానుక..

### 20 వేల రూపాయలు అందజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



గండేపల్లిమండలం జెడ్ రాగం పేట గ్రామానికీ చెందిన పలివెల ప్రసాద్ కుమార్తె అశ్విత గాలింకి చినబాబు జడ్ రాగం పేట గ్రామంలో శుక్రవారం జరగడంతో కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకొనే పేదింటి వధువు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, దీనికోసం వారం రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, కంటే సురేంద్ర, ఉండవిల్లి వరప్రసాద్, ఫాస్టర్ సుదర్శన్, గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మోసాల అవేర్నెస్

ప్రజాభూమి జగ్గంపేట



కిర్లంపూడి మండలం గెద్దనా పల్లి గ్రామంల్ల హైస్కూల్ లో జగ్గంపేట సి ఐ వై ఆ ర్ కె మహిళా సంరక్షణ అవేర్నెస్ ప్రోగ్రాం,రోడ్డు ప్రమాదాల నివారణ,అలాగే వివిధ రకాల సైబర్ నేరాలు, మోసాల గురించి , ఇంటి నేరాలు,బ్యాగ్ లిఫ్టింగ్ నేరాలు, మోటార్ బైక్స్ నేరాల నివారించడానికి తీసుకోవలసిన జాగ్రతలు, అవేర్నెస్ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ద్వి చక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించా లనీ, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఈవ్ టీజింగ్ , మత్తు పదార్థాలు , పానీయాల జోలికి వెళ్ళకూడదు అని క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్, వివిధ రకాల జూదము లకు దూరంగా వుండాలని విద్యార్థినీ విద్యార్థులకు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం వెంకట పతి రాజు ఉపాధ్యాయులు ఎండి కాసిమ్ ,వీరబాబు, సాయికుమార్ ఇతర ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు ఏ విధంగా సిద్ధం చేయాలో శిక్షణా కార్యక్రమం ఎంతో ప్రయోజనం

### ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధికి సక్రమమైన ప్రణాళికలు సిద్ధం చేసేందుకు శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి అలియాస్ బుజ్జి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ అవగాహన శిక్షణా కార్యక్రమం ఎంతగానో ప్రయోజనం చేకూర్చుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చిన అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జీపీడీపీ , బీపీడీపీ , డీపీడీపీ -2025-2026 యాక్షన్ ప్లాన్ గూర్చి ఒక్కరోజు శిక్షణ లో మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి , ఎంపీటీసీల , సర్పంచులు పాల్గొన్నారు. గ్రామ పంచా యతీ అభివృద్ధి ప్రణాళిక మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవగాహన పెంచడమే లక్ష్యంగా, గ్రామపంచాయతీ, మండల, మరియు జిల్లాల స్థాయిలో ప్రజల సంక్షేమానికి సంబంధించి తీసుకోవలసిన చర్యలు, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్ద చేరవేయడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడంపై ఈ శిక్షణలో తెలియజేయడం జరిగింది.

## శ్రీరంగ పట్టణం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డిఓ ఆర్ కృష్ణ నాయక్

ప్రజా భూమి కోరుకొండ



రెవిన్యూ డివిజనల్ అధికారి రాజమహేంద్రవరం ఆర్ కృష్ణ నాయక్ కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామం నందు నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సు కు శుక్రవారం హాజరయ్యారు. ఆర్డీవో వెంట తహశీల్దారు సుస్వాగతం, ఇతర రెవిన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు. రెవిన్యూ సదస్సు సందర్భంగా వొచ్చిన అర్జీలను స్వీకరించడం, వాటిని పి జి ఆర్ ఎస్ పోర్టల్ లో నమోదు చెయ్యాలనీ ఆదేశించారు. డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సు వివరాలు ముందుగా గ్రామాల్లో ప్రచారం కల్పించడం, ప్రజలని భాగస్వామ్యం చేయాలన్నారు. రాజమండ్రీ డివిజన్ పరిధిలో గురువారం వరకూ 534 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. అర్జీలు పరిష్కార నేపధ్యంలో మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.

## రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం :ఆర్యవైశ్య సంఘం నాయకులు కృతజ్ఞతలు

### - రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ను కొత్త కొండబాబును గజిమాలతో ఘనంగా సత్కరించిన ఆర్యవైశ్య సంఘం పిఠాపురం మండలం అధ్యక్షులు ఇమిడి శెట్టి నాగేంద్ర కుమార్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 20: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వెలగ వెంకట నగేష్ పిఠాపురం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమిడి శెట్టి నాగేంద్ర కుమార్, వాసవి కన్యకా పరమేశ్వరి భక్త సమాజం కార్యదర్శి కంచర్ల నగేష్ ' కర్ణాటకపు తాతాజీ మాజేటి సూర్య గణేష్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులను గుర్తించి రాష్ట్ర కార్పొరేషన్ లో కాకినాడ జిల్లా నుంచి కొండబాబును ఆర్యవైశ్య డైరెక్టర్ గా నియమించడం చాలా ఆనందంగా ఉందని ఈరోజు మా మండలం నుంచి విచ్చేసి వారిని ఘనంగా సత్కరించ కున్నమని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించడమే కాకుండా జనవరి 31 తేదీన వాసవి మాత ఆత్మార్పణ వేడుకలు కూడా అధికారికంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం ఆర్యవైశ్యులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనపడుతుందని అన్నారు. కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులను గుర్తించిన ప్రభుత్వ పెద్దలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అదేవిధంగా ఆర్యవైశ్యలలో చాలా పేదవారు కూడా ఉన్నారని వారికి కూడా జీవనోపాధి కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి కార్పొరేషన్ ద్వారా రుణాలు, గృహాలు, షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు చేయూతని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ సతీష్ పిఠాపురం ఆర్యవైశ్య సంఘం చైర్మన్, ములుకురి వెంకటరాజు గుప్తా చేబ్రోలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కొత్త జగన్మోహన్ వాసవి క్లబ్ అధ్యక్షులు, చక్క వీరబాబు, ఆత్మూరి రాము, ఇమ్మిడిశెట్టి ప్రసాద్, కంచర్ల బద్రి, జగ్గంపేట ఆర్యవైశ్య ప్రముఖులు బి.నూక బాబు, బి వీరసత్య, కంచర్ల బాబు, దారా శ్రీనివాస్, మానేపల్లి వీర్రాజు గుప్తా, మాతం శెట్టి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రూరల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు

### కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు




ప్రజాభూమి, కాకినాడరూరల్

కాకినాడ రూరల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. సీనియర్ పాత్రికేయుడు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలను నిర్వహించారు. క్లబ్బు అధ్యక్షుడిగా ప్రకాష్ ను కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్లుగా ఐ న్యూస్ శీలి లక్ష్మణరావు, సాగర్ సాక్షి నానీ లను, జాయింట్ కార్యదర్శిగా వి. రవికుమార్ ను కోసాధికారిగా వార్త సత్యనారాయణ, మరియు యూనియన్ గౌరవ సలహాదారులుగా వి అర్జున్, బి భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు ప్రకాష్ మాట్లాడుతూ నిరంతరం వార్తల సేకరణలో అనేక ఇబ్బందులు పడే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననిఅన్నారు. తనకు అధ్యక్ష పదవిని ఇచ్చిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని మర్యాదపూర్వకంగా నూతన కమిటీ కలిసి పుష్ప గుచ్చంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ను నానాజీ అభినందించారు కాకినాడ రూరల్ ప్రెస్ క్లబ్ ఒక అద్భుతమైన స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు. క్లబ్బుకు అవసరమైన సహాయ సహకారాలు తన నుండి ఉంటాయని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబును, మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబులను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు సుధీర్,నానాజీ,కుమార్, ప్రకాష్,శ్రీను సుబ్రహ్మణ్యం,ప్రసాద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా బస్వా వీర వెంకట నాగేంద్ర (వీరబాబు) పేరును డిస్ట్రిబ్యూషన్ కమిటీ (డి సీ)లు ప్రతిపాదన


ప్రజా భూమి జగ్గంపేట



మెట్ట ప్రాంతంలో ప్రతిష్టాత్మకమైన ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కు కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందిన బస్వా వీర వెంకట నాగేంద్ర(వీరబాబు) పేరును ఏలేరు డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్(డి సీ) లు ప్రతిపాదన. రేపు పెద్దాపురంలో జరిగే ఈ ఎన్నికలకు జగ్గంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల చెందిన ఆరుగురు డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ లు ఓటింగ్ లో పాల్గొని బస్వా వీరబాబును చైర్మన్ ఎన్నుకుంటారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ బస్వ వీరబాబును, జగ్గంపేట డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ నీలం శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ నన్ను ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా సూచించిన ఏలేరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ లకు ముఖ్యమంత్రిచంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చినరాజప్ప, వ సత్య ప్రభ, పిఠాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ కి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, వీరం రెడ్డి కాశి బాబు, తూము కుమార్, బుర్రి సత్తిబాబు, ఘాజింగం సత్తిబాబు, అడబాల ఆంజనేయులు, కంచుమర్తి రాఘవ, బోదిరెడ్ల సుబ్బారావు, దాపర్తి సీతారామయ్య, పెద్దాడ వెంకన్న దొర, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షునిగా ఒమ్మి రఘురామ్

ప్రజా భూమి జగ్గంపేట



వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావానికి ముందు నుండి జగన్ గారితోనే ఉంటూ, జగ్గంపేట నియోజకవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్న ప్రతిసారి పార్టీ క్యాడర్ కు ధైర్యాన్ని నింపుతూ, పార్టీ జెండాను నిలబెట్టడమే కాకుండా,పార్టీ ఏ పని అప్పగించిన ఎంతో వ్యయప్రయాసలకోర్చి భాధ్యత గా పని చేసే ఒమ్మి రఘురామ్ ను కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షునిగా నియమించినట్టు వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఒమ్మి రఘురామ్ గతంలో వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అమలాపురం పార్లమెంటు జిల్లా బూత్ కమిటీల ఇన్చార్జ్ గా, రామచంద్రాపురం, తుని అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకునిగా బాధ్యతలు నిర్వహించారు. రఘురామ్ సతీమణీ ఒమ్మి బిందుమాధవి జగ్గంపేట జడ్పీటీసీ గా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ పార్టీ ఏ పని అప్పగించిన ప్రతిఫలం ఆశించకుండా పార్టీ గెలుపుకు పనిచేస్తూనే ఉంటానని,నాపై నమ్మకంతో కాకినాడ జిల్లా బూత్ కమిటీలు భాద్యతలు అప్పగించిన జగనన్నకు, సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబుకి ఇతర పార్టీ నాయకులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కాకినాడ జిల్లాలో బూత్ కమిటీల బలోపేతానికి నియోజకవర్గ సమన్వయకర్తలతో సహకారంతో కృషిచేస్తానని అన్నారు. జిల్లాలో పార్టీ శ్రేణులు అందరూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీని పటిష్ట పరిచి గెలుపుకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు రఘురామ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ విమర్శించిన అమిత్ షా నిపార్టీ నుండి బహిష్కరించి మంత్రి పదవి నుండి బర్తరపు చేయాలి

### సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగరం లో సిపిఐ ఎంఎల్ నాయకత్వంలో అంబేద్కర్ పై . కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన. అవయాళంగావ్యాఖ్యలకు నిరసనగా,కళ్ళకు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించడం జరిగింది. నిన్న పార్లమెంటరీ సమావేశంలో షాడో హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవహేళన చేస్తూ,అవమాన పరుస్తూ చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం ఏలేశ్వరం సిపిఐ ఎం ఎల్.వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేయటం జరిగింది. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి పార్లమెంట్లో అడుగు పెట్టిన అమిత్ షా సిగ్గు లేకుండా ఈలాంటి మాటలు మాట్లాడడం హేమమైన చర్య ,భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవ ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షా ని వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలి, మరియు మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము అమిత్ షా పై దేశద్రోహం కింద కేసు పెట్టి భారత ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయాలని , ఎస్సీ ఎస్టి అట్రసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు నల్ల రిబ్బన్లు కళ్ళకి కట్టుకొని.నిరసనలు చేయడం నిరసనలచేసినటువంటి నాయకులను పోలీసులు అక్రమంగా కేసులుపెట్టడం . అగ్రకుల పోలీసులు యొక్క ఈ దుశ్చర్యను సిపిఐ ఎల్ ఎంఎల్ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గండేటి నాగమణి గుమ్మడి పాదాలమ్మ దళిత నాయకులు నాగులపల్లి అర్జునుడు మసిరపు రాజారావు వల్లి కొండలరావు గోనాపు సాయి సాసపల్లి సీత పశ్చిమల్ల సుబ్బలక్ష్మి గుమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## వాలీబాల్ పోటీల్లో విఎస్ఎం ప్రథమస్థానం!




ప్రజాభూమి ,రామచంద్రపురం. బొమ్మూరు జిఎంఆర్ లో నిర్వహించిన పాలిటెక్నిక్ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీల్లో విఎస్ఎం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు .ఈ మేరకు శుక్రవారం ఇంజనీరింగు అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డా.కె.బాలాజి తెలిపారు.ఐపిఎస్ఎం 2024 మీట్లో మొత్తం గోదావరి జిల్లాలకు చెందిన 14 టీమ్ లు పాల్గొనగా విఎస్ఎం విద్యార్థులు ఫైనల్స్లో కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్ విద్యార్థులతో పోటీపడి విజయం సాధించారని తెలిపారు. గురువారం జరిగిన ఫైనల్స్లో తలపడి విజయం పొందిన సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల వైస్ ప్రెసిడెంటు ఎంఎస్ఎన్ మూర్తి, ఇంజనీరింగు ప్రిన్సిపల్ డా.కె. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ వి.రవీంద్ర, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎవివి శ్రీనివాసు, పిడి టి.సత్తిరాజులు ఈసంధర్భంగా విజేతలను అభినందించారు.

## విద్యుత్ పొదుపుపై ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

### - విజేతలకు డిఈఈ రత్నాలరావు బహుమతులు ప్రధానం



ప్రజాభూమి, రామచంద్రపురం. విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో భాగంగా రామచంద్రపురం డివిజన్ ఈఈ రత్నాలరావు విద్యార్థులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై ఇందనం పొదుపుపై అవగాహన కల్పించారు. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం డివిజన్ కార్యాలయం నందు జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఇంధన పొదుపు పై విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విజేతలకు కే రత్నాల రావు , ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ డివిజన్ బహుమతీ ప్రదానం చేశారు. దీనిలో భాగంగా అసిస్టెంట్ ఇంజనీర్ మేడిశెట్టి వెంకట రమణ ,అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.కె. నజీర్ ఖాన్, జేఏవో , ఎడియం డి. శ్రీనివాస్ , విద్యార్థుల తల్లితండ్రులు , పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కే రత్నాల రావు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి తెలియచేస్తూ ఇంధన పొదుపు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ డ్రాయింగ్ పోటీలలో రామచంద్రపురం లోని మోడరన్ స్కూల్ ,నారాయణ స్కూల్ , ఎస్ కె పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎస్పై జి మునిసిపల్ స్కూలు , వికాస్ స్కూల్ మరియు ఎస్టి ఆన్ గ్లోరియా కు చెందిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో చిరంజీవి డి. నాగ అభిజ్ఞ , జి. విష్ణు ప్రియ , సి హెచ్ ఏ ఎస్ సందీప్ , కార్తీక , హర్ష రాఘవన్ ,అంజుశ్రీ , సుధీప , దుర్గాప్రసాద్ ,దీవెన విజేతలుగా బహుమతులు అందుకున్నారు.

## చైల్డ్ సైకాలజీ కోర్సును సద్వినియోగం చేసుకోండి

### బ్రోచర ఆవిష్కరించిన వీసీ వై శ్రీనివాసరావు



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పీజీ డిప్లొమా కోర్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసి ఆచార్య వై శ్రీనివాసరావు తెలిపారు. యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ డిప్లొమా ఇప్పటివరకు రెండు బ్యాచ్ లు విజయవంతంగా పూర్తి అయ్యాయని మూడో బ్యాచ్ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏడాది కాలపరిమితితో 40 సీట్లతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిర్వహణలో పీజీ డిప్లొమా కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ డిప్లొమా కోర్సు ఎక్కువ డిమాండ్ తో విజయవంతంగా నడపబడుతుందని తెలియజేసారు. ఏదైన డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పీజీ డిప్లొమా కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు జనవరి 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చునని, జనవరి 22న కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ 92462 87989 నెంబర్ ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్స్ డా.పి.విజయనిర్మల, అకాడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య కెవి స్వామి, కోర్స్ కోఆర్డినేటర్ డా. నక్కిన నారాయణ, డా. పడాల రాజశేఖర్, డా. సిహెచ్. భవాని పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ స్టాంపులు రెవెన్యూ మార్కెట్ ధరల విలువ పెంపుపై ఈస్టర్లు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ
జిల్లాలో మార్కెట్ ధరలు విలువల పెంపుపై శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రిజిస్ట్రేషన్, స్టాంపులు, రెవెన్యూ, జిల్లా పరిషత్తు, సబ్ రిజిస్ట్రార్లు మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధరలు విలువలు రివిజన్-2024 అంశంపై మార్కెట్ విలువలు పెంపుదల కొరకు తయారు చేసిన ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మార్కెట్ విలువలు రివిజన్ 2024 ప్రతిపాదనలను ప్రజల నిమిత్తం ఈ నెల 20 నుంచిరిజిస్టర్ ఆఫీసు నోటీసు బోర్డు, వెబ్సైట్ నందు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిపాదనలపై నేటి నుంచి 24వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రివిజన్ చేసిన మార్కెట్ ధరలకు ఈ నెల 27న తుది ఆమోదం తెలపడం జరుగుతుందని, ఆమోదం పొందిన తుది మార్కెట్ ధరల విలువలను జనవరి 01, 2025 నుంచి అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్తు సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి,కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కె.ఆనందరావు, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శివరాం, మార్కెట్ వాల్యూ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ జెయుఎన్.జయలక్ష్మి, జగ్గంపేట, పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు, సామర్లకోట, తాళ్లరేవు తుని, సర్పవరం, కాకినాడ సబ్ రిజిస్ట్రార్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## భూపతి పాలెం లో జూనియర్ కళాశాల ప్రతిపాదనపైఅధికారుల బృందాన్ని పంపి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి నివేదిస్తాం

### - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
భూపతిపాలెం లో జూనియర్ కళాశాల ప్రతిపాదనపై త్వరలో అధికారుల బృందాన్ని పంపి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.శుక్రవారం గోకవరం మండలం భూపతిపాలెం ఏపి రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టరు సందర్శించారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గల్లా రామచంద్ర రావు జూనియర్ కళాశాల ప్రతిపాదనపై కలెక్టర్ కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, భూపాలపాలెం రెసిడెన్షియల్ పాఠశాల నిర్వహణా, జూనియర్ కళాశాల ఏర్పాటు కు అనుకూలత, అందుబాటులో ఉన్న స్థలం తదితర అంశాలపై చర్చించడం జరిగింది. గతంలో రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన అన్యాక్రాంతం అయిన భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గల్లా రామచంద్ర రావు తెలియ చేశారు. ఇక్కడ 480 విద్యార్థులు చదువుకుంటున్నారని వివరించారు. ఇక్కడ జూనియర్ కళాశాల అవశ్యకత ఉందనీ, ఇప్పటికే శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి వినతి



పత్రం అందజేసినట్లు తెలిపారు. కలెక్టరు ప్రశాంతి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిశీలన కోసం రావడం జరిగిందన్నారు. త్వరలో ఉన్నతాధికారులు పర్యటించి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాల నిర్వహణా, సామర్థ్యం పై కలెక్టరు సమీక్షించారు.కలెక్టరు వెంట రెసిడెన్షియల్ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గల్లా రామచంద్ర రావు, ప్రిన్సిపల్ బి. రవి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో కాలం చెల్లిన వస్తువులు విక్రయం - ప్రజలు ప్రాణాలతో చెలగాటం.

**రెవిన్యూ, ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు.**
**భాగ్య కిరాణా, మీసేవ యజమానిపై కేసు నమోదు.**
**14 రకాల వివిధ వస్తువులు కాలంచెల్లినవిగా గుర్తింపు.**
**స్టాక్ సీజ్ జాయింట్ కలెక్టర్ కోర్టుకు కేసు.**
**రేషన్ కంది పప్పు షాపులో గుర్తింపు. ఫుడ్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు వెల్లడి.**





ప్రజాభూమి, రామచంద్రపురం.
గొల్లపాలెంలో గల భాగ్య కిరాణా, మీసేవ షాపుపై రెవిన్యూ,ప్రజాపిర్యాదుల పరిస్కార వ్యవస్థ (పిజి ఆర్ ఎస్) అదికారులు దాడిచేసి తనిఖీలు నిర్వహించారు.ఈ తనీఖీల్లో 14 రకాల వివిధ వస్తువులను కాలం చెల్లినివిగా కాకినాడకు చెందిన ఫుడ్ ఇన్స్పెక్టర్ కె.సుబ్బారావు గుర్తించినట్టు ఆయన పేర్కొన్నారు.అలాగే ఈ తనిఖీల్లో ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే రేషన్ కందిపప్పు పేకట్లు కూడా ఉన్నట్లు గుర్తించారు.అయితే వీటిపై సంబంధింత పౌరసరఫరాల అధికారికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.





### బాధితురాలు పిర్యాదుపై అదికారులు తనిఖీలు.

ఈ షాపు యజమాని నేతి భగవాన్ కాలం చెల్లిన వస్తువులు విక్రయించడతో అనారోగ్యం బారినపడిన బాదితుడు పులగల సత్యనారాయణతో పాటు శలపాక గ్రామానికి చెందిన పోల్నాటి సూర్యచంద్ర పిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. ముందుగా కాజులూరు తహసిల్దార్ ఎల్.శివకుమార్ విచారణ చేపట్టగా విషయం గ్రహించిన తహసిల్దార్ కాకినాడ ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులకు సిఫార్సు చేయడంతో కాకినాడ నుండి ఫుడ్ ఇన్స్పెక్టర్ కే.సుబ్బారావు వచ్చి తనిఖీలు నిర్వహించారు వీరిద్దరు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .గతకొద్ది రోజులు క్రితం కాజులూరు మండలం శెలపాక గ్రామానికి చెందిన పులగల సత్యనారాయణ గొల్లపాలెంలో భాగ్య కిరాణా షాపులో ఒక తేనె బాటిల్ కొన్నాడు.అదితీసుకుని త్రాగిన కొంత సేపటికే వికారం వాంతులు , విరేచనాలు కావడంతో విషయం గ్రహించి సకాలంలో వైద్యం చేయించుకున్నాడు.అయితే తాను కొన్న తేనెబాటిల్ కాలం చెల్లిందిగా గుర్తించారు.దీంతో షాపు యజమాని నేతి భగవాన్ ని నిలదీయడంతో తనతప్పు ఒప్పుకుని వినియోగదారుడు సత్యనారాయణకు సొమ్ములు చెల్లించేందుకు సిద్దపడగా తీసుకోకుండా గొల్లపాలెం పోలీస్ స్టేషన్ లో షాపు యజమాని భాగవాన్ పై పిర్యాదు చేసాడు.అయితే ఆఫిర్యాదుపై రాజకీయ పార్టీనేతలు కలుగజేసుకోవడంతో తృప్తి పడని పిర్యాది సత్యనారాయణ, ఇదే గ్రామానికి చెందిన పోల్నాటి సూర్యచంద్రతో మీకోసం కార్యక్రమములో పిర్యాదు చేయడంతో గురువారం ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో కేవలం తేనే కాకుండా మొత్తం 14రకాల వస్తువులు కాలం చెల్లిన విధంగా గుర్తించారు.వీటిని సీజ్ చేసి షాపు యజమాని నేతి భగవాన్ పై కేసు నమోదుచేసారు. దీంతో ఈ కేసును జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టులో వచ్చేనెలలో పెట్టనున్నట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు తెలిపారు.

### ప్రాణం పోతే మాగతేంటి బాధితులకు న్యాయం జరగాలి .

షాపు యజమాని కాలం చెల్లిన వస్తువులన్నీ అమ్ముకుని సొమ్ములు చేసుకోవడం ఇతనికి కొత్తేమీ కాదని ధనార్జన ధ్యేయంగా ఇతను అలాంటి వస్తువులు అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని వినియోగదారుడు పి.సత్యనారాయణ ,ఫిర్యాదిపోల్నాటి సూర్యచంద్ర ,ఆర్యవటం గ్రామానికి చెందిన బండి వీర వెంకట సత్యనారాయణ లు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను తట్టుకున్నాను కాబట్టి సరిపోయిందని పిల్లలైతే మేము ఏమైపోవాలని చదువు సంధ్య లేనివాడము కాబట్టి మాకు ఇలాంటి వస్తువులు అంటగట్టిసొమ్ములు చేసుకుంటున్నారని వాపోయారు. గతంలో ఇతను మీ సేవ కేంద్రం ,విద్యుత్ బిల్లుల విషయంలో కూడా ప్రజలను తప్పుతో పట్టించి అధికారులకు దొరికిన సంఘటన సందర్భంగా గుర్తు చేశారు. అయినప్పటికీ ఇతను ప్రజలను తప్పుదోవ పట్టించే ఆలోచన మాత్రం మారలేదని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## వినియోగదారుల హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం
వినియోగదారుల హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.సునీత పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి సునీత అధ్యక్షతన జాతీయ వినియోగదారుల హక్కులపై డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం థీమ్ అయినటువంటి వినియోగదారుల న్యాయపాలనకు డిజిటల్ మరియు వర్చువల్ హియరింగ్ సౌలభ్యం అనే అంశంపై వివరణ ఇచ్చారు. ఏర్పాటు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ వినియోగదారుల యొక్క హక్కులైన భద్రత హక్కు, అవగాహన హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం తెలుసుకునే హక్కు, పరిష్కరించుకునే హక్కు, విన్నవించుకునే హక్కు గూర్చి విద్యార్థులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని అన్నారు. ప్రతి వస్తువుకి బిల్లు తీసుకొని వస్తు విక్రయాలు చేయాలని బిల్లుతో కూడిన విక్రయాలు చేయడం ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధిలో పాత్ర పోషించినట్లు అవుతుందని తెలియజేశారు. ఆన్లైన్లో విక్రయాలు చేసేటప్పుడు ఆథరైజ్డ్ వ్యక్తుల వద్ద మాత్రమే విక్రయించాలని, వినియోగదారులకి స్వచ్ఛమైన కల్తీ లేని వస్తువులు పొందే హక్కు కలిగి ఉందని వస్తువుల్లో కల్తీ జరుగుతూనే ఉందని విక్రయించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు.




ఈ కార్యక్రమానికి ఆన్లైన్ ద్వారా ప్రత్తిపాడు కోర్టు ప్యానల్ అడ్వకేట్ అవసరాల దేవి విద్యార్థులను ఉద్దేశించి తగు సూచన చేశారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఫిర్యాదులు చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ పీవో డాక్టర్ ప్రయాగమూర్తి మాట్లాడుతూ వాణిజ్య ప్రకటనలు ద్వారా తప్పుదోవ పట్టిస్తే పది లక్షల జరిమానా రెండేళ్ల జైలు రెండోవసారి నేరం రుజువైతే 50 లక్షల వరకు జరిమానా మరియు జైలు విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి వి రామారావు మాట్లాడుతూ ఆన్లైన్ వినియోగంలో జరిగే తప్పిదాల గూర్చి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యాపకులు డాక్టర్ కే బంగార్రాజు. ఇతర అధ్యాపకులు. కే సురేష్. డాక్టర్ శివప్రసాద్ డాక్టర్ ఎస్ కే మదీనా. శ్రీలక్ష్మి. సిహెచ్ పుష్ప. కుమారి మేరీ రోజిలిన. మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### ఎల్ సి సి లను సమగ్రంగా పరిష్కారం చెయ్యాలి కొత్తపల్లి గ్రామ రెవెన్యూ సదస్సు లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
పేదలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై అందే ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించి, గైడ్లైన్స్ కి లోబడి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుంచి వచ్చిన వినతులను కలెక్టర్ ప్రశాంతి పరిశీలించారు. ముఖాముఖి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని చెప్పారు. ల్యాండ్ సీలింగ్ కేసు లకి చెందిన అర్జీలు పరిష్కారం విధానంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సు లని సమర్థవంతంగా చేపట్టి ప్రజల సమస్యలకి పరిష్కారం అయ్యే విధంగా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డిసెంబరు 12 నుంచి జనవరి 8 వరకూ గ్రామ రెవెన్యూ సదస్సు లని నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలోమండల స్థాయి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సూచనలను అనుసరించి రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించే సమయంలో సమయ పాలన తో పాటు రెవిన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. ఆయా గ్రామాలకు చెందిన భూ సంబంధ రికార్డులను అందుబాటులో ఉంచి, అర్జీ దారులకు సంతృప్తి చెందేలా వివరాలు తెలియ చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో గురువారం వరకూ 101గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు




నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిలో ఆమోదయోగ్యం అయిన వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అర్జీలు పరిష్కార విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

గోకవరం తహశీల్దారు ఎంవి సాయి ప్రసాద్ వ వివరాలు తెలియ చేస్తూ, మండల పరిధిలో ఈరోజు మధ్యాహ్నం 2 గంటల వరకు 20 మంది అర్జీలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం మండల పరిధిలో అర్జీలను స్వీకరించినట్లు పేర్కొన్నారు.

ఈ సదస్సులో కె ఆర్ సీసీ ఎఎస్ డి సి ఎస్ . భాస్కర్ రెడ్డి, తాహసిల్దార్ ఎంవి సాయి ప్రసాద్, ఏ డీ ఏ మల్లిఖార్జున రావు , డిప్యుటీ తాహసిల్దార్, మండల సర్వేయర్ , ఇతర మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇష్టారీతిన వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలి

## బ్రాహ్మణపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు మళ్లీ నిర్వహించాలి

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును ప్రైవేటు స్థలంలో నిర్వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి ఆర్డీవో చిన్నయ్య కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏ సొంత స్థలంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడంతో ప్రజలు, రైతులు రెవిన్యూ సదస్సులకు హాజరు కాలేదని, మళ్లీ రెవెన్యూ సదస్సును గ్రామ నడిబొడ్డున నిర్వహిం చేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆయన కోరారు. వీఆర్వోకు ఫోన్ చేసి చెప్పినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వీఆర్వో పైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డీవోకు తెలిపారు.

# అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పది

## - టిడిపి కడప జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయ రామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని టిడిపి కడప జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తన తల్లి సింగారెడ్డి జయమ్మ 4 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. స్థానిక పాత గండి రోడ్డు నందు గల మదర్ తెరిసా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు స్వీట్లు, పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం సింగారెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని, కాబట్టి ప్రతి ఒక్కరూ దానగుణం అలవరచుకొని అనాధలకు అండగా నిలబడాలని అన్నారు. అన్నదానం నిర్వహించడం వల్ల మన సమాజంలో పేదరికాన్ని దూరం చేయడమే కాకుండా మనుషుల మధ్య ప్రేమ, సహాయ సహకారాలు పెరిగేందుకు కారణమ వుతుందని అన్నారు. అన్నదానం మనకు సామాజిక బాధ్యత ను గుర్తుచేస్తుందని అన్నారు. సమాజంలో శాంతి , ప్రేమ, సహనం పెరిగేందుకు దానగుణం ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేష్, ఆకుల సురేష్, రాహుల్, గంగాధర్, నల్లమేకల రామాంజనేయులు పాల్గొన్నారు.

# తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు సంఘీభావం తెలిపిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి పులివెందుల



పులివెందుల నుండి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న స్వామి భక్తులు ఓం ప్రకాష్, నవీన్, సుధాకర్, తదితరులకు మున్సిపల్ చైర్మన్ వల్లెపు వర ప్రసాద్ శుక్రవారంసంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చక్రాయపేట మండలం అద్దాలమర్రి వద్ద వెళ్తున్న వారిని చేరుకుని వారికి తినుబండా రాలు అందజేశారు. తిరుమలకు వెళ్లేంతవరకు ఏమైనా అవసరమైతే నా వంతు సహాయ సహకా రాలు కావాలంటే వెంటనే నాకు ఫోన్ చేయాలని వారికి తెలిపారు. సురక్షితంగా వెళ్లి స్వామివారిని దర్శించుకోవాలని ఆకాంక్షించారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు - సీఐ సురేష్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి తెలిపారు. సీఐ సురేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ తిరుపాల్ నాయక్ పేకాట శిబిరాలపై తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. చింతలమడుగు పల్లె లో పేకాట ఆడుతున్న ఏడు మంది ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 2300 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్ఐ తిరుపాల్ నాయక్ వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న సింగారెడ్డి కుటుంబ సభ్యులు


ప్రజాభూమి, వేంపల్లె



శ్రీ ఆంజనేయ స్వామి వారిని ని దర్శించుకుంటే పాపభీతి హరించిపోయి ఆత్మబలం, ధైర్యం, సంకల్పం భక్తులకు తోడవుతుందని టిడిపి కడప జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. సింగారెడ్డి కుటుంబం ధనుర్మాసం లో ప్రతి ఏటా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించే సంప్రదాయాలు ఉండేటివి. ఆ క్రమంలో కుటుంబ ఆనవాయితీగా వస్తున్న ధనుర్మాసం లో శ్రీ ఆంజనేయ స్వామి వారిని సింగారెడ్డి జయరామిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వేంపల్లి లోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం లో ధనుర్మాస పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం 5వ రోజు సందర్భంగా పంచలోహ కవచంలో శ్రీ ఆంజనేయ స్వామి దర్శనమిచ్చారని ఆలయ ఈఓ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామివారికి అభిషేకం, నక్షత్ర హారతి, కుంభహారతి, మంత్రపుష్పం, మహా మంగళహారతి, అర్చన తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. అలాగే శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారిని తోమాలలతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారని తెలిపారు. ధనుర్మాసంలో ప్రతిరోజూ ఉదయం 5.00 గంటలకు ఆలయ అర్చకుల నేతృత్వంలో స్వామివారికి విశేష దేవదేవుని అలంకారాలు, పూజలు జరుగుతాయని తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.

# అస్తిత్వ అవస్థల్లో ఆదివాసీలు

## స్టూడెంట్స్ ప్రొడక్షన్ కోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్

ప్రజాభూమి పులివెందుల టౌన్



అస్తిత్వ వ్యవస్థల్లో ఆదివాసీలు ఉన్నారని రాజ్యాంగం లోని ఐదవ షెడ్యూల్ భూభాగం 17.352 చదరపు కి , మీ ఉంది అందులో చెంచు, కోయ, గోండు, కోలాం, పర్ధాన్, తోటి, అంద్, నాయక్ పోడు, మున్నే వార్, కొలవార్, లాంటి ఆదిమతెగలు దట్టమైన అడవులలో ఉన్నారని స్టూడెంట్స్ ప్రొడక్షన్ కోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ అన్నారు. శుక్రవారం ఎస్పీఎఫ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రకాశం, కర్నూల్, గుంటూరు, మహబూబ్ నగర్, నల్లగొండ, తదితర జిల్లాలలోని దట్టమైన అటవీ ప్రాంతంలో వేల సంవత్సరాలుగా జీవిస్తూ ఉన్నారు ఆయన అన్నారు. అందులో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటి డి ఎ) ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ, ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికలో గిరిజన అభివృద్ధి కోసం 1975- 1976 లో దేబార్ కమిషన్ సూచించిన విధంగా ఏర్పడిన సంస్థలు వీటికి స్వయం ప్రతిపత్తి అధికారాలు ప్రత్యేక నిధులు విధి విధానాలతో ఈ భూభాగంలో జీవో నెంబర్ 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలులో ఉంటుంది అన్నారు. ప్రభుత్వ జనరల్ చట్టాలు ఈ ప్రాంతంలో చెల్లవు ఈ షెడ్యూల్ ప్రాంత భూభాగము ప్రత్యేకంగా పరిపాలిం చాల్సిన వి కానీ ఆ పరిస్థితులు లేవు అన్నారు. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం పరిపాలన న్యాయ వ్యవస్థ అంతా కూడా ప్రాజెక్ట్ అధికారి కంట్రోల్ లో పనిచేయాలి కానీ ఆ పరిస్థితి లేదు అన్నారు. షెడ్యూల్ 5(1) ప్రకారం ఈ ప్రాంత ఉద్యోగాలన్నీ రాజ్యాంగంలోని ప్రకరణ 342ను అనుసరించి 1950 కన్నా ముందు షెడ్యూల్ ప్రాంతం లో స్థిరనివాసం కలిగిన తెగలకు ఇవ్వాలి దీని ఆధారం గా 29 శాఖలకు 29 రకాల జీవోలను జారీ చేస్తూ 155 రకాల ఉద్యోగాలను ఈ ప్రాంతంలోని షెడ్యూల్ ట్రైబల్ లకు రిజర్వుడు అయ్యాయి అన్నారు. షెడ్యూల్ ప్రాంతాలలోని ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వేసి ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఏనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నిర్వహించాలి అని కోరారు. ఉద్యోగస్తుల బదిలీలు, ప్రమోషన్లు ఇక్కడే నిర్వహించాలి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా విద్యా సంరక్షణ చేయాలి అన్నారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నంతవరకు జరిగింది అన్నారు. ఆదివాసీలకు రావలసిన ఉద్యోగాలన్నీ మైదాన ప్రాంత వాసులకు వెళ్తున్నాయి వీరికి విద్య, ఉద్యోగ, ఉపాధి ,రాజకీయ రంగాలలో ఆదివాసీలకు అన్యాయం జరుగుతుంది అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఎస్సీ, ఎస్టీలు రాష్ట్రాలలో వర్గీకరణ చేసుకోవచ్చు అని పిలుపునిచ్చింది, అయినప్పటికీ ఆదివాసీలు వర్గీకరణకు సుముఖంగా లేరు అన్నారు.

ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కమిషన్ ని మించి వాస్తవాలు తేల్చి నల్లమల లోని చెంచులకు గ్రామ హోదా పరిస్థితి లేదు వారికి సరైన రోడ్లు, విద్య, వైద్యం కరెంటు వంటి వసతులు కల్పించి చెంచులకు ప్రత్యేక గ్రామ గుర్తింపు నివాళి అన్నారు. వివిధ నదుల ద్వారా వచ్చు నీటిని వ్యవసాయ పంటలకు ఉపయోగించుకునే విధంగా ఉండాలి నేటికీ ఆదివాసీలు వర్షాధార పంటపై ఆధారపడి ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి పెట్టి బంజరు భూములను ఎంజాయ్ మెంట్ చేసే భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలను ఆదుకోవాలని ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. 1949 ఎల్విన్ కమిషన్ నుండి రాజ్యాంగం అమలు నదులుకొని పెస చట్టం, ఐ టి డి ఏ వంటివి ఏర్పాటు చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆదివాసీల పక్షాన నిలవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# అమిత్ షాను సమర్థిస్తారాచంద్రబాబుకు బండి జకరయ్య సూటి ప్రశ్న

## రాహుల్ గాంధీ పై కేసు పెట్టడం దుర్మార్గం

## కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య

ప్రజాభూమి, కడప సిటీ:



పార్లమెంటుప్రాంగణంలో గురువారంఅంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో జరిగినతోపులాటలో బాధ్యునిగా చేస్తూ రాహుల్ గాంధీ పై కేసు నమోదు చేయడాన్ని కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య తప్పు పట్టా రు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ,గురువారం ఉదయం పార్లమెంటు కా ర్యకలాపాలు ప్రారంభం కావడ నికి ముందే ఎన్డీఏ, ఇండియా ఎంపీలు పార్లమెంట్ఆవరణలో నిరసనకు దిగారు అన్నారు. అమిత్షావ్యాఖ్యలు వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదట ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు కాంగ్రెస్,డీఎంకే, ఆర్ జె డి,ఎన్ సి పి శరతపవ ర్, వామపక్షాలు తదితర పార్టీ లసభ్యులునిరసనప్రదర్శించారఅన్నారు. నిరసనఅనంతరం ఊరేగింపుగా పార్లమెంటు లోకి ఎంపీల ప్రవేశ ద్వారమైన మకర ద్వారం నుంచి లోపలికి వెళ్ళేందుకు అక్కడికి చేరుకు న్నారన్నారు. అయితే ఆ సమయంలో మకర ద్వారం వద్ద అధికారపక్ష సభ్యులు నిరసన వ్యక్తంచేస్తున్నారన్నారు .ప్రతిపక్షఎంపీలు అటువైపురావడంతో ఇరువర్గాలు పోటపాటిగా నినా దాలు చేయడం ప్రారంభించా యన్నారు. దీనితో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బిజెపి సభ్యులు కర్రలతో కూడిన పకా ర్డును పట్టుకొని ఆ కర్రలతో కాంగ్రెస్ ఎంపీల మీద దాడి చే శారని, పార్లమెంట్ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారని జకరయ్య చెప్పారు. బిజెపిఎంపీలు మల్లికార్జున ఖర్గేను తోసివే స్తే అతని మోకాలికి గాయం అ యిందని కుంటుకుంటూ సభ లోకి వెళ్లారని, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కు లేఖ రాశారని చె ప్పారు.దీనికి సంబంధించి కాం గ్రెస్ పార్టీ వీడియో విడుదల చేసిందన్నారు. కాబట్టిమొదటగా తప్పు చేసింది అమిత్ షా అనిదాని మీద ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తే బిజెపి ఎంపీలు దౌర్జన్యం చేయడం సరి కాదని తక్షణమే రాహుల్ గాంధీ పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు..ముందునువ్వు రాష్ట్రంమీద దృష్టిపెట్టు. తర్వాత జాతీయ రాజకీయాల గు రించి మాట్లాడు అని హితవు పలికారు. ఈ సమావేశంలో ఏఐసీసీ సమన్వయకర్త అబ్దుల్ సత్తార్, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెం విజయ విజయభాస్కర్ పాల్గొన్నారు.

# అమ్మవారిశాలలో ధనుర్మాస పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన 120 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాస పూజలు ఆలయంలో ప్రతిరోజు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రతిరోజు ఉదయం 5గంటలకు ఏకా వర్తి, ద్వితీయా వర్తి, తృతీయా వర్తి,పంచా వర్తి, నక్షత్ర,రథ, కుంభ, మహా మంగళ హారతులు వేద మంత్రోచ్చరణతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ధనుర్మాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని మూల విరాట్ అమ్మవారు భ్రమరాంబ అలంకారంలో దర్శనమిచ్చారని తెలిపారు. ఉత్సవ మూర్తి అమ్మవారు ఉన్ని వస్త్రాలంకరణలో భ్రమరాంబ గా అలంకరించారు. ఇలా ధనుర్మాసంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారని తెలిపారు. అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఎత్తుకొని ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు.వేంపల్లె పట్టణ ఆర్యవైశ్య మహిళలు కుంకుమ పూజ, కుంకుమార్చన, లలితా సహస్ర నామాలు, వాసవి అష్టోత్తర నామావలి పారాయణం చేశారు. అనంతరం భక్తులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వివేకా పిఏ ప్రైవేట్ కేసు లో ఇద్దరిని విచారించిన పోలీసులు

ప్రజాభూమి,పులివెందుల



మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యకేసులో ఆయన పీఏ వెంకట కృష్ణారెడ్డి ప్రైవేటు కేసుపై పోలీసులు పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, వేంపల్లి జడ్పిటిసి సభ్యుడు రవి కుమార్ రెడ్డి లను శుక్రవారం డీఎస్పీ కార్యాలయం లో పులివెందుల డిఎస్పి మురళి విచారించారు. గత సిబిఐ అధికారి రామ్ సింగ్ బెదిరిస్తున్నారని పులివెందుల కోర్టులో కృష్ణారెడ్డి ఫిర్యాదు చేయడంతో, కోర్టు ఆదేశాల మేరకు గత ఏడాది డిసెంబర్ 15 తేదీ న మాజీమంత్రి వైయస్ వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్ ల పై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసినారు. ఈ కేసు కు సంబంధించి వారిపై ఛార్జ్ షీట్ కూడా పోలీసులు కోర్టు లో దాఖలు చేసిన విషయం తెలిసిందే. కానీ గత ప్రభుత్వంలో పోలీసులు ఈ కేసు పై సరైన విచా రణ లేకుండా చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిం దని ఆరోపణలు రావడం జరిగింది. ఈ కేసు పై పూర్తి విచారణ చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించడంతో పోలీసులు మళ్లీ దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసుకు సంబంధించి సాక్షులకు సీఆర్పీసీ 160 కింద నోటీసులు పులివెం దుల డిఎస్పి మురళి నాయక్ జారీ చేసిన విషయం తెలిసిందే. లాయర్ ఓబుల్ రెడ్డి, భరత్ కుమార్ యాదవ్ , రఘునాథరెడ్డి , ఇ సీ సురేంద్ర నాథ్ రెడ్డి , మూలి రాజేష్ కుమార్ రెడ్డి, ప్రభావతమ్మ, వీఆర్వో మహేశ్వర్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి,బయప రెడ్డి లను పోలీసులు ఇదివరకే విచారించడం జరిగింది. వైయస్ మనోహర్ రెడ్డి,వేంపల్లి జడ్పిటిసి సభ్యుడు రవికుమార్ రెడ్డి లు శుక్రవారం ఉదయం10గంటల కు హాజరు కావడంతో న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారించి వారు ఇచ్చిన వాంగ్మూలాన్ని వీడియో, ఆడియో రికార్డు చేసినట్లు డిఎస్పి తెలిపారు.

# క్రీడా స్ఫూర్తితో ఉమ్మడి అనంత జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలి

## - అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము



విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని, క్రీడల్లో ప్రతిభను కనపరుస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా ఖ్యాతిని రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఇనుమడింప చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ ప్రారంభమైన ప్రాంతీయ పాలిటెక్నిక్ కళాశాలల 2024 క్రీడోత్సవాలు శుక్రవారం(20వ తేదీ) ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతపురం కళాశాల ప్రిన్సిపల్ సి. జయరామిరెడ్డి అధ్యక్షత వహించిన ముగింపు కార్యక్రమంలో వివిధ కళాశాల నుంచి పలు క్రీడా అంశాలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి రాష్ట్రస్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉత్సాహం, కేరింతలు, ఆనందోత్సాహాలతో కళాశాల ప్రాంగణం నందు పండుగ వాతావరణం నెలకొంది. సంక్రాంతి, భోగి పండుగ ఇప్పుడే వచ్చిందా అన్నంతగా వాతావరణం కళాశాలలో నెలకొందని అనంతపురం కళాశాల ప్రిన్సిపల్ సి జయచంద్ర రెడ్డి అభివర్ణించారు. ఈ క్రీడా పోటీల్లో బాలికల విభాగంలో ఖోఖో, బ్యాట్మింటన్, డబుల్స్ , వాలీబాల్ క్రీడల్లో అనంతపురం కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బ్యాడ్మింటన్స్ సింగిల్స్ లో పీవీకేకే ఐటీ కాలేజీ విద్యార్థినులు, బాలుర విభాగంలో వాలీబాల్, బ్యాడ్మింటన్ లో ధర్మవరం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. 100 మీటర్ల పరుగు పందెంలో కే. శ్రీవల్లి(అనంతపురం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని) మొదటి స్థానం పొందింది. 100 మీటర్ల రిలే విభాగంలో అనంతపురం పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థినిలు విజేతలుగా నిలిచారు. బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ ను గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు సాధించారు.

## వైఎస్ జగన్ జన్మదినానికి వైకాపా శ్రేణులు తరలిరండి

ప్రజా భూమి ,లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో శనివారం నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు మండల పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు మండల కేంద్రమైన లేపాక్షి లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్కడే కేక్ కట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, మండల ఉపాధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, లేపాక్షి మండల పరిధిలోని సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ నారాయణస్వామి కోరారు.

## పులమతిలో ముగిసిన ఆధార్ క్యాంప్

ప్రజా భూమి, లేపాక్షి




మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన ఆధార్ అప్డేషన్ క్యాంప్ శుక్రవారం ముగిసింది. ఎంపీడీవో నరసింహామూర్తి, మండల విద్యాధికారి నాగరాజు ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆధార్ అప్డేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ ఆధార్ క్యాంప్ లో పులమతి పంచాయతీ పరిధిలోని 230 మంది విద్యార్థులు ప్రజలు ఈ ఆధార్ అప్డేషన్ క్యాంలో పాల్గొన్నట్లు క్యాంప్ సూపర్వైజర్ శ్రీనివాసులు తెలిపారు. ఆధార్ అప్డేషన్ క్యాంపులో పిడి రామాంజనేయులు, పాఠశాల సహాయకులు పఠాన్ బాబాద్దిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తన తో మెలగాలి: న్యాయమూర్తి రాజ్యలక్ష్మి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం స్థానిక ఉప కారాగారాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో ఆహారం, పరిసరాల శుభ్రత, ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తప్పులు చేసి జైలూకు రావడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులకు గురి కావడంతో పాటు కుటుంబ మర్యాద కూడా దెబ్బతింటుందన్నారు. జైలుకు రావడం వల్ల వ్యక్తిగత ప్రతిష్ట కూడా దెబ్బతింటుందని, కనీసం జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత అయినా మంచి ప్రవర్తనతో ప్రశాంత జీవనం సాగించాలన్నారు. న్యాయవాదులు ఏర్పాటు చేసుకోలేని నిందితులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సబ్ జైలుకు సరఫరా అవుతున్న ఆహార ధాన్యాల నాణ్యతను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి హనుమన్న, న్యాయవాదులు సంతోషి కుమారి, కళావతి, ఈశ్వరప్ప, లోక్ అదాలత్ సిబ్బంది శారద తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వివిధ సంఘాల నాయకులు విమర్శించారు. శుక్రవారం అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న అమిత్ షా రాజ్యాంగ నిర్మాత పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించడం తగదన్నారు. వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి బహిరంగ క్షమా పణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ శ్రీరాములు, జామియా మసీదు ముతవల్లినూరుల్లా, ఇషాక్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ కౌన్సలర్ రామ్మూర్తి, ముస్లిం నగారా ఉమర్ ఫరూక్, క్రైస్తవ యువజన సంఘం నాయకులు మనోజ్, శ్యాం బాబు, అబ్రహం, మైనార్టీ యువ నాయకులు జుబేర్, జబీవుల్లా,దళిత సంఘం నాయకులు కిష్టప్ప, హరి తదితరులు పాల్గొన్నారు.

## కంచి సముద్రంలో బ్రహ్మ చైతన్య స్వామి ఆరాధన ఉత్సవాలు

ప్రజాభూమి, లేపాక్షి:



మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో శ్రీ గొందావళి సద్గురు బ్రహ్మ చైతన్య స్వామీజీ 111వ ఆరాధనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఆరాధన ఉత్సవాలు ఈనెల 25వ తేదీ వరకు నిరాటంకంగా నిర్వహించడం జరుగుతుందని సద్గురు భక్తి మండలి సభ్యులు పేర్కొన్నారు. ఈ వారం రోజులపాటు ఉదయం ఏకాదశి వార రుద్రాభిషేకం, గోపూజ, సహస్రనామ పూజ, తారకమంత్ర జపం, నవగ్రహ జపము, అఖండ రామ భజన, సుందరకాండ పారాయణం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని మండలి సభ్యులు తెలిపారు. ఈనెల 23న ఉదయం దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాత్రి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 24వ తేదీ సీతారాముల బ్రహ్మరథోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. 25వ తేదీ ఉదయం భిక్షా కార్యక్రమం అనంతరం సీతారాముల పట్టాభిషేక మహోత్సవం, రాత్రి సీతారాముల పూల పల్లకి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తమండలి సభ్యులు తెలిపారు.

## అగ్రిగోల్డ్ భూములను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో పరిశీలన

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి, తిరుపతి రావు.**

ప్రజాభూమి, పుట్లూరు





పుట్లూరు మండలంలోని అగ్రిగోల్డ్ ఆస్తులను శుక్రవారం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఆంధ్రప్రదేశ్ లో అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు వారికి న్యాయం చేయడం లేదని కూటమి ప్రభుత్వమైన ఐఏఎస్, ఐపీఎస్ లతో కూడిన కమిటీ వేసి బాధితులకు సమగ్ర న్యాయం దిశగా అడుగులు వేయాలని, ఆయన అనంతపురం జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. శుక్రవారం అనంతపురం పరిసర ప్రాంతాల్లో అగ్రిగోల్డ్ కి సంబంధించిన 217 ఎకరాల భూమి సిఐడి ఆధ్వర్యంలో ఉండగా ఆ భూముల్లో అగ్రిగోల్డ్ బాధితుల తరఫున పర్యటించారు. 8,రాష్ట్రాల్లో 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని గుర్తు చేశారు. 6,300 కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టుకున్న అగ్రిగోల్డ్ యాజమాన్యం విలాసవంతమైన బతుకులు బతుకుతుంటే బాధితులు మాత్రం రోజుకొకరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్ లో 800 మంది, తెలంగాణలో 200 మంది, కర్ణాటకలో 400 మంది, ఒరిస్సాలో 200 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆస్తులు స్వాధీనం చేసుకుని కొందరి బాధితులకు ఐదు లక్షల చొప్పున పరిహారం ఇచ్చారని, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కేవలం 900 కోట్ల పరిహారం అందించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అగ్రిగోల్డ్ బాధితులకు సమగ్ర విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని ఇప్పటికైనా ఐఏఎస్, ఐపీఎస్ లతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 26 జిల్లాలను కలియతిరిగి అగ్రిగోల్డ్ బాధితులకు వారి కుటుంబ సభ్యులకు కష్టాలు తీర్చాలన్నారు. 7వేల ఎకరాల అగ్రిగోల్డ్ భూములు సిఐడి అటాచ్ మెంట్ చేసిందని వీటన్నింటినీ చిన్న చిన్న కమతాలుగా విభజించి అమ్మకాలు జరిపి బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. విజయవాడ సమీపంలో హాయిలాండ్, విశాఖపట్నంలో యారాడ రిసార్ట్స్ తదితర ప్రాంతాల్లో భూములు వేల కోట్ల రూపాయలు విలువైనవి ల్యాండ్ బ్యాంకు గా ఉన్నాయని, ప్రభుత్వం వీటన్నిటినీ గుర్తించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకపోతే సంక్రాంతి తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కుల్లాయప్ప, సిద్దేశ్వర, జిల్లా అధ్యక్షులు నారాయణప్ప,సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి టి, నారాయణస్వామి తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి టి రంగయ్య, తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ , ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, పెద్దిరాజు, శీన, ఓబుల పత్తి, పెద్దన్న, బాలు, బాలకొండయ్య, దావీద్, దేవరాజు, వెంకట శివ, సురేంద్ర, నాగ రంగయ్య, నడిపి నారాయణ, ధన, నవీన్, అగ్రిగోల్డ్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## "విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం"- పుట్టపర్తి తహసీల్దార్ డాక్టర్ అనుపమ

ప్రజాభూమి (పుట్టపర్తి), శ్రీ సత్యసాయి జిల్లా







విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పుట్టపర్తి పుట్టపర్తి తహసీల్దార్ డాక్టర్ అనుపమ పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల రక్షణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఎనుములపల్లి జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ అధ్యక్షతన "వినియోగదారుల హక్కులు- విద్యార్థులకు అవగాహన" సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహ సిల్దార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు అనునిత్యం చట్టాలపై అవగాహనతో ఉండి సరైన సేవలు అందుకునేందుకు కృషి చేయాలని సూచించారు. తద్వారా సామాజిక చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు కల్తీలపై అప్రమ త్తంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని, శుభ్రమైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, టేస్టింగ్ సాల్ట్, రంగు వేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని కల్తీ ఆహారం గురించి వివరించారు. సివిస్టిటి రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని, తద్వారా ఏదైనా మోసానికి గురైతే వినియోగదారుల సంఘాల ప్రతినిధులను లేదా వినియోగదారుల ఫోరమ్ లను ఆశ్రయించి న్యాయం పొందేందుకు అవకాశం ఉందన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఖాదర్ వలీ మాట్లాడుతూ, విద్యార్థులను చైతన్య పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలోనూ వినియోగదారుల క్లబ్బులను ఏర్పాటు చేసిందని, వాటివల్ల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగేందుకు దోహదపడుతున్నాయన్నారు. తరువాత విద్యార్థులకు వినియోగదారుల రక్షణపై పలు కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి గణేష్ కూడలి వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వినియోగదారులు మోసపోకుండా ఉండాలని ర్యాలీలో విద్యా ర్థులు నినాదాలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వినియోగదారుల అధ్యక్షులు చలపతి, ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి , మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు వైద్య పరీక్షలు

### రమానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం

ప్రజా భూమి, లేపాక్షి




మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 75 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. గర్భవతులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. మానసిక, శారీరక ఒత్తిళ్లకు దూరంగా ఉండాలన్నారు. నియమం ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రిలోనే వ్యాక్సిన్లను వేసుకోవాలన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. రమానందన్ తన మాతృమూర్తి పేరున రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి పలు ధార్మిక, ప్రజోపయోగ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే గత ఏడాది కాలంగా లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందచేయడం జరుగుతోన్దని రమానందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా అనుబంధ కమిటీల్లో నాయకులకు పదవులు -నియోజకవర్గ బాధ్యురాలికి సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గం లోని పలువురు వైకాపా ముఖ్య నాయకులకు రాష్ట్ర అధిష్టానం పార్టీ అనుబంధ సంఘాలకు ప్రతినిధులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నాగమణి, బూత్ కమిటీల జిల్లా అధ్యక్షులుగా వాల్మీకి లోకేష్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడిగా మహేష్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా మార్కెట్ చాంద్ భాషాలను నియమిస్తూ రాష్ట్ర అధిష్టానం నియామక ఉత్తర్వులు అందజేసింది. తమకు పార్టీ కీలక పదవులు దక్కడం లో సహకరించిన హిందూపురం నియోజకవర్గ వైకాపా బాధ్యురాలు దీపిక, వైకాపా నేత వేణురెడ్డిలను శుక్రవారం ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైకాపా అధిష్టానం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా పరిధిలో వైకాపాను మరింత బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి ఎండగడతామని తెలిపారు. తమను ఆయా పార్టీ అనుబంధ సంఘాలకు ప్రతినిధులుగా నియమించడం పట్ల ప్రతిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్ గాడ్గే బాబాకు ఘనం నివాళులు

### - బాబా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య

ప్రజాభూమి, అనంతపురము



స్వచ్ఛ భారత్ కోసం పరితపించిన సత్ గాడ్గే బాబాకు నగరంలోని చాకలి ఐలమ్మ కాలనీలో శుక్రవారం పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య మాట్లాడుతూ, గాడ్గే బాబా మహారాష్ట్రలో జన్మించారన్నారు. పేదల సమస్యల పట్ల పోరాడే వ్యక్తి అని కొనియాడారు. అప్పట్లోనే శ్రమదానం చేసి పరిశుభ్రత కోసం తపించాడని భారత్ రాజ్యాంగ నిర్మత బిఆర్ అంబేద్కర్ గాడ్గే బాబాని అభినందించారన్నారు. అలాంటి మహనీయులని కేంద్ర ప్రభుత్వం వర్ధంతి జయంతి నిర్వహించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి.హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సి. నాగప్ప, ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శులు సంజీవులు, లక్ష్మీనారాయణ, చేతి వృత్తిదారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ, చేతి వృత్తిదారుల సమాఖ్య నగర కార్యదర్శి వీరాంజి లక్ష్మీదేవి, వీర నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పులమతిలో అయ్యప్ప స్వామి మండల పూజ

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని పులమతి గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. అయ్యప్ప మాలదారులు ఉపవాస దీక్షతో మండల పూజ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారలు అయ్యప్ప భజన సంకీర్తనలను ఆలపించారు. అనంతరం గురుస్వామి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల పూజకు వచ్చిన అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మండల పూజ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థ నారాయణ, వెంకట్రామిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, జే కే ప్రభాకర్, అనిలాచారి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677